
NEET - 2025
తెలుగురాష్ట్రాల్లో బెస్ట్ ర్యాంక్ నారాయణదే!
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital

NEET - 2025
అన్ని కేటగిరీలలో
10 లోపు 8 ర్యాంకులు | 100 లోపు 64 ర్యాంకులు | 1000 లోపు 229 ర్యాంకులు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00



# TOP RANKS IN ALL CAT.

112 MUSKAN ANAND Appl. No. 250411010560
114 KVISHWAK AGARWAL Appl. No. 250411487853
116 DEEPIKA T M Appl.No. 250411200081
124 CHITTANOOR Y Appl.No. 250410596732
126 DASARI SRI SAI P Appl.No. 250410051488
147 R SREESHANTH Appl.No. 250410777199
151 SANSKAR SHARMA Appl.No. 250410080886
160 KATARIYA SAGAR Appl.No. 250411435232
161 KAVIN S E Appl.No. 250411175470
163 ADITYA CHAUDHARY Appl.No. 250410011241
166 BORELLI SUJITH Appl.No. 250411043806
171 HARSHIT GINOTRA Appl.No. 250410492183
172 YV VARAPRASAD Appl. No. 250410382944
184 KRISSHANK B A Appl. No. 250410010799
190 V R MATHURITHA Appl.No. 250410175253
193 ADITYA KUMAR Appl.No. 250410601966
196 ADITYA V PARMAR Appl.No. 250410002804
196 V SINDHUSRI Appl.No. 250410079578
212 HEET KUNDARIYA Appl.No. 250410170682
212 M MANVITHA REDDY Appl.No. 250411304104
220 Daksh Kumar Appl.No. 250410263563
224 RAAGHAVI BYALAL Appl.No. 250410309285
231 J P ABHIINAVA Appl.No. 250411068998
237 SIDHARTH JARUPLA Appl.No. 250410809255
253 POGULA SRIRAM Appl. No. 250410171769
256 HARISHRAJ D V Appl. No. 250410005477
263 K PRAJWAL SINGH Appl.No. 250410356967
282 ANVESHA Appl.No. 250411045314
299 PRISHA ARORA Appl.No. 250411659433
301 SABAVAT RAMU NAIK Appl.No. 250410815256
320 KEDARI GANESH Appl.No. 250410737643
320 NIRANJAN G H Appl.No. 250410844974
320 SHASHWAT MOHAN B Appl.No. 250410836215
321 SUPREETH S Appl.No. 250410822890
323 N YOGESH KARTHIK Appl.No. 250410237224
327 JATIN KUMAR Appl.No. 250410003431
331 Dishita Appl. No. 250410587781
332 RISHIK MADAN JAI Appl. No. 250410001721
335 PAGIDALA DEEPIKA Appl.No. 250410200308
337 MANDAVA JAI SIMHA Appl.No. 250410265072
343 M HANSIKA REDDY Appl.No. 250410813599
344 BHUMI SINHA Appl.No. 250410829059
344 DESHGAURAV YADAV Appl.No. 250410266896
346 RUCHITHA B S Appl.No. 250410023361
350 KAJAL DHAKARIYA Appl.No. 250410287308
352 VEMPATI LAKSHITA Appl.No. 250410067812
353 B PRASANDEEP Appl.No. 250410172445
365 NAVNEET V Appl.No. 250410065265
367 P ROHITHA REDDY Appl. No. 250410331459
374 TARPIT SHAH Appl. No. 250410228799
377 PUJARI HASINI Appl.No. 250410476646
379 ANKITA KABIRAJ Appl.No. 250410585664
379 D AKSHAY KEERTHAN Appl.No. 250411055503
395 MOODU PAVANI Appl.No. 250410108100
401 CHILAMKURI NITYA SRI Appl.No. 250410101459
405 ADYASHA ANURADHA J Appl.No. 250410552241
412 KOLLURU SRI LAKSHMI Appl.No. 250411047476
413 KARNIK KAKADIA Appl.No. 250410225643
419 V GURU PARDHIV Appl.No. 250410069343
425 HIMNISH BABARIYA Appl.No. 250410970205
430 TVSS AKSHAY KUMAR Appl. No. 250411150530
431 R GOVARDHAN Appl. No.250410303415
435 YUVRAJ GHAI Appl.No. 250410306777
447 ANISH KHANDELWAL Appl.No. 250410109642
458 SANJHANA J KUMAR Appl.No. 250410020136
459 JAYASRI A S Appl.No. 250410176371
480 JEEVAN RAJ G Appl.No. 250410025855
484 MEKALA RENUKA Appl.No. 250410045458
486 J M RUTHVIK Appl.No. 250411336062
502 K TRIDAL VARDHAN Appl.No. 250410485484
515 BULA NAIMESHA Appl.No. 250410789137
515 M VENKATA SRINIVAS Appl.No. 250410800960
517 S SHANMUGHA Appl. No. 250410000922
520 M GERARD JOSEPH Appl. No. 250411600772
532 TERLI VISHWAK Appl.No. 250411113497
534 D NITHIN KUMAR Appl.No. 250410177978
536 K SRIRAM YADAV Appl.No. 250410754927
546 S VAISHNAV KUMAR Appl.No. 250410089403
562 M SESHA SAI CHARAN Appl.No. 250410000481
563 P LALIT SHRIHAS Appl.No. 250410136773
585 G SRUTHI HASINI Appl.No. 250410300425
605 KAKARALA NIKITA Appl.No. 250411177058
607 DHRUTI BHADUKIYA Appl.No. 250410110196
609 BOYAPATI DURGA Y Appl.No. 250410071416
628 MAYANK SAHU Appl. No. 250410068044
632 BATHULA MOUNIKA Appl. No. 250410518647
638 BK AKSHITHA Appl.No. 250410576714
645 VARSHITH H Appl.No. 250410893266
646 N YASHASWINI Appl.No. 250411046815
646 T NIKHILA Appl.No. 250410428518
649 DEON JINS Appl.No. 250410008751
657 BHAVANASI ESHANTH Appl.No. 250410510738
666 A NIKHIL KUMAR REDDY Appl.No. 250410624079
670 JATIN Appl.No. 250410000624
684 SHAIK MOHAMMAD A Appl.No. 250410203250
687 SHIVAM Appl.No. 250411076678
692 D HANUMANTHU NAIK Appl. No. 250411103959
698 ADITI VIPULKUMAR P Appl. No. 250410054436

Due to space constraints, only a few achievers are shown.



Scan QR For Admissions

## NARAYANA

## N-VAIDYA-2026
### NEET LONG TERM BATCH
### ADMISSIONS OPEN
ATTRACTIVE FEE CONCESSIONS FOR MERITORIOUS STUDENTS

### Programme's Features
- Special focus on the critical concepts of Physics & Chemistry.
- Multiple Conceptual Tests for improvement in numerical solving abilities in Physics & Chemistry.
- A thorough and effective academic follow up on the specific grey areas of every student.
- Special motivational classes as per students' requirement.
- Regular analysis and error rectification.

### Merit concessions based on NEET-2025 Marks

| MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS in NEET-2025 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| › 370 | 90% | 330-339 | 40% |
| 360-369 | 75% | 320-329 | 30% |
| 350-359 | 60% | 300-319 | 20% |
| 340-349 | 50% | | |

## NEET LONG TERM BATCH STARTS FROM 18th JUNE 2025

Trust Narayana to fulfil your NEET dreams, as #YourDreamsAreOurDreams

### 2024 లాంగ్ టర్మ్ కోచింగ్ లో నారాయణ ని నమ్మారు. 2025 NEET లో నారాయణ తో గెలిచారు

| STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS | STUDENT NAME | NEET-2024 MARKS | NEET-2025 MARKS | INCREASED MARKS |
|---|---|---|---|---|---|---|---|
| SAFA SAIF QURAISHI | 277 | 585 | + 308 | PAVAN KATTAMANCHI | 168 | 422 | + 254 |
| KOTHA KAMALA RAO | 242 | 562 | + 320 | AKANKSHYA SWAIN | 155 | 415 | + 260 |
| P V SAI JITHENDRA NAATH | 258 | 543 | + 285 | SREEJA EDURU | 206 | 414 | + 208 |
| MOKATI SRINADH | 143 | 474 | + 331 | GANTA BHOOMIKA | 158 | 407 | + 249 |
| ABHILASH CHILUVERU | 267 | 469 | + 202 | RAM KARAN SINGH | 199 | 403 | + 204 |
| K V M SRI HARSHA | 183 | 461 | + 278 | KONDRATHI ARUNTEJ | 170 | 400 | + 230 |
| S NANDINI | 146 | 433 | + 287 | SIRISHA SANAPATHI | 133 | 399 | + 266 |
| GADDAM CHARAN TEJA | 122 | 431 | + 309 | WALTHATI PAWANKUMAR | 172 | 379 | + 207 |
| RENUKA MADIKI | 221 | 430 | + 209 | MARRI HIMABINDU | 171 | 373 | + 202 |

NARAYANA® EDUCATIONAL INSTITUTIONS

NEET LONG TERM BRANCHES: ANANTHAPUR • Khaja Nagar - Day Boys & Girls - Ph: 9912342560, 8328156819. • Vadiyampeta, Girls Hos Ph: 8179880115, 9502887777. CUDDAPAH • NGO Colony Day Boys & Girls - Ph: 8179880585, 9912341791. EAST GODAVARI - KAKINADA Santhinagar Day - Boys & Girls - Ph: 8179880688, 9866602346. GUNTUR • Guntur Day - Boys & Girls - Ph: 9912342207,8179880548. • Guntur - Hos - Boys & Girls - Ph: 9912342207, 8179880633. KURNOOL • Lakshmi Nagar - Day (Boys & Girls), Hos Girls - Ph: 7337336357, 8179880438. NELLORE • Kakupalli Boys Resi. Ph: 8179880607, 8317558265. • Haranatha Puram Day- Boys & Girls - Ph: 8179880611, 9441523160. • Dhanalakshmi Puram Girls Resi. - Ph: 9912343878, 8179881289. ONGOLE Day Boys & Girls - Ph: 8179880042, 7337336421. TIRUPATI New Balaji Colony, Boys Hos & Day - Ph: 7337337069, 7337336092. • Korla Gunta, Girls Hos & Day - Ph: 8179969006, 8179973073. VIJAYAWADA • Kanuru, Boys Hostel - Ph: 8179880552, 7799638899. • Moghalrajapuram, Day Scholars - Boys & Girls - Ph: 9912317888, 8179917389. • Kanuru Girls Hostel - Ph: 7337335699, 8179880552. VISAKHAPATNAM Day - Boys & Girls • CBM Compound - Ph: 9966234159, 8555828868, 9912340781. Hostel - Boys Paradesipalem, Ph: 8179880701, 9963905426, 9912340781. Hos - Girls- Boyapalem, Ph: 8179880713, 9963905426, 9912340781.

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Toll Free: 1800 102 3344 | www.narayanagroup.com

Sri Chaitanya NEET 2025లో
ఆలిండియా ఆల్ కేటగిరీల్లో 100 లోపు 57 ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులవే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00

Sri Chaitanya
NEET-LONG TERM
VAIDYAH 2026
ADMISSIONS OPEN

Infinity Learn BY SRI CHAITANYA

NEET ను గెలవడం
అనివార్యంగా మార్చే శ్రీచైతన్య శిక్షణ

ఫిజిక్స్, కెమిస్ట్రీని మేధస్సుతో ఎదుర్కొనేలా చేసే శిక్షణతో NEET 2025 లో
క్లాస్ రూమ్ కోచింగ్ ద్వారా మరో అద్భుత విజయాన్ని లిఖించిన శ్రీచైతన్య

ALL-INDIA 1 RANK — రాజస్థాన్ విద్యార్థి CLASSROOM PROGRAMME KAVISH APPL.NO. 250411147966 (GEN-EWS)

ఆలిండియా టాప్ 11 లోపు 6 ర్యాంకులు

ఛండీఘడ్ విద్యార్థి ALL-INDIA 5 RANK CLASSROOM PROGRAMME DIVYA APPL. NO. 250410401431 (ST)
పంజాబ్ విద్యార్థి ALL-INDIA 6 RANK CLASSROOM PROGRAMME MD SAMEER APPL. NO. 250410822821 (OBC)
విజయవాడ విద్యార్థి ALL-INDIA 8 RANK CLASSROOM PROGRAMME B DHEERAJ KUMAR APPL. NO. 250410546302 (ST)
హైదరాబాద్ విద్యార్థి ALL-INDIA 10 RANK CLASSROOM PROGRAMME MANGARI VARUN APPL. NO. 250410102078 (OBC)
హైదరాబాద్ విద్యార్థి ALL-INDIA 11 RANK CLASSROOM PROGRAMME YANDRAPATI SHANMUKH APPL. NO. 250410025239 (OBC)

తెలుగు రాష్ట్రాల నుండి
ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు
అత్యధిక ర్యాంకులు సాధించినది శ్రీచైతన్య విద్యార్థులు అయినందుకు గర్వపడుతున్నాం

ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 100 లోపు 19 ర్యాంకులు

RANK 12 AASHI SINGH APPL. NO. 250410681718*
RANK 15 M SINGH RAJPUROHITH APPL. NO. 250410788527*
RANK 16 R SINHA CHAUDHURI APPL. NO. 250410018626*
RANK 20 RUPAYAN PAL APPL. NO. 250410013768*
RANK 33 MOHAMMAD SAMEER APPL. NO. 250410822821
RANK 35 KAVISH APPL. NO. 250411147966
RANK 37 A SHANMUKHA NISHANTH APPL. NO. 250410046613
RANK 38 TEJAS GHOTGALKAR APPL. NO. 250410005029
RANK 46 MANGARI VARUN APPL. NO. 250410102078
RANK 48 Y SHANMUKH APPL. NO. 250410025239
RANK 50 ABHINEET NAGARAJ APPL. NO. 250410397164
RANK 60 SNEHASIS DAS APPL. NO. 250410826940*
RANK 63 H VIJAYA RAJA K S APPL. NO. 250410262075
RANK 64 PODILAPU AVINASH APPL. NO. 250410036374
RANK 78 RAKESH A J APPL. NO. 250410146769*
RANK 87 RAGHAV APPL. NO. 250411402080
RANK 92 T SIVA MANIDEEP APPL. NO. 250410682794
RANK 94 SHAH TEJAS APPL. NO. 250410552620*
RANK 100 MUSKAN APPL. NO. 250410005688*

ఆలిండియా ఓపెన్ కేటగిరి 100లోపు 19 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరి 1000లోపు 98 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరి 100లోపు 57 ర్యాంకులు

మన విజయవాడ గాయత్రి నగర్ క్యాంపస్‌లో
NEET-2026 లో 720 కి 720 మార్కులు సాధించడమే లక్ష్యంగా లాంగ్‌టర్మ్‌లో 330 మందికి తెలుగురాష్ట్రాల బాలికల కొరకు స్పెషల్ బ్యాచ్

Sri Chaitanya
VAIDYAH MISSILE-720
Programme
మరిన్ని వివరాలకు: 94407 29470 / 93814 56844

Merit concessions based on NEET-2025 Marks in AP

| Marks range | Concession |
|---|---|
| >370 | 90% |
| 360 to 369 | 75% |
| 350 to 359 | 60% |
| 340 to 349 | 50% |
| 330 to 339 | 40% |
| 320 to 329 | 30% |
| 300 to 319 | 20% |

Note: above concessions are applicable upto 20th June 2025

VIJAYAWADA: GOSALA MPL SRIPRADHA BHAVAN (BOYS) RESIDENTIAL - 9177954222 / 9948024095 / 9494788892 / 9100085360, GOSALA MPL SRIPRADHA BHAVAN (GIRLS), RESIDENTIAL - 8008232244 / 8977740611 / 9398592470 | GAYATRI NAGAR LONGTERM CAMPUS, NEET VAIDYAH AC CAMPUS - 9440729470 / 9908320969 / 8977022740 / 8977022735, SARASWATHI - 9912343670, 9912342225, 9440591487, 8523814328, SARADA NILAYAM - 9912343670 / 9912342225 / 9177613515, INDRA TOWERS - 9676398777, 9849488444 | GUNTUR: NEET LONG TERM CAMPUS, DAYS/RESIDENTIAL - 9704288444 / 9177503618 / 9502875525 | VIZAG: DWARAKANAGAR - SRI PADHA BHAVAN, DAYS SCHOLAR CO-ED - 9177524187, 8106034888, BOYS RESIDENTIAL - 9177524187, 9177204863 | SRI VAIBHAVI CAMPUS (WALTAIR UPLANDS) GIRLS RESIDENTIAL - 8790563336, 9177213574, RAMAN BHAVAN & SRI PADHA BHAVAN GIRLS (BOYAPALEM) - GIRLS RESIDENTIA - 9494012024, 7989126399, 9177201369 L RAMAN BHAVAN (KURMANNAPALEM) - DAYS SCHOLAR CO-ED - 8985645131, 9848375896 | RAMAN BHAVAN (GAJUWAKA), DAYS SCHOLAR CO-ED - 9177643514, 9908953988, SOUDHAMINI SOUDHA CAMPUS (GAJUWAKA), DAYS SCHOLAR CO-ED - 9177643514, 9908953988 | TIRUPATI: VEDA VYAS BHAVAN - 1 & 3, DAYS/RESIDENTIAL - 9100091734, VEDA VYAS BHAVAN 3, RESIDENTIAL - 8978333491, MAIN CAMPUS, DAYS SCHOLAR - 0877-2252535, PDAMAVATHI SOUDHAM, RESIDENTIAL - 9100091667

శ్రీచైతన్య విద్యాసంస్థలు
Ph: 040 66 06 06 06 | www.srichaitanya.net
Scan the QR code for Registration

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice

Sri Chaitanya ACADEMY
India's Most Trusted
Result-Oriented Coaching Center!
ADMISSIONS OPEN
NEET & IIT-JEE
1 & 2 Years Courses
GUKESH DOMMARAJU World Chess Champion
VISAKHAPATNAM: DWARAKA NAGAR - 91774 44307, 95151 11047 | GAJUWAKA - 95152 22373, 70931 85111

Know Your Place Among Crores of Students
Want to Know Your level for National Success? Discover the Only Way to Find Out...
India's largest scholarship amount
Get UPTO 100% SCHOLARSHIP*
• NASA Trips
• Gadgets
• Cash Prizes
FOR GRADES 7-12
SCORE 2025
INDIA S LARGEST SCHOLARSHIP EXAM
For students of classes 3 to 11 (CBSE & STATE)
శ్రీచైతన్య స్కూల్ టెక్నో కరిక్యులమ్
Sri Chaitanya Educational Institutions
Infinity Learn
రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవి
Exam Dates 28 సెప్టెంబర్ & 12 అక్టోబర్ 2025
Scan the QR code for Registration
SCHOOL: 040 7104 5045 | COLLEGE: 040-6606 0606 | SCORE: 1800 121 600 600 | INFINITY LEARN: www.infinitylearn.com/score

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలన కొనసాగుతోంది. ఉమ్మడిరాష్ట్రంతో పాటు విభజనతరువాత కూడా ఇప్పటివరకు ఒకే పార్టీఅధికారంలోఉండేది. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, బిజెపిలతో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. దీనితో గతంలో మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకునేఅవకాశాలుచాలా వరకు తగ్గుముఖం పట్టాయి. మంత్రిమండలి కూర్పు నుంచి కార్పొరేషన్ చైర్మన్ పదవుల నియామకాల వరకు అన్నీ అంశాల్లో తూకం వేసి అందరికీ సమన్యాయం చేయాల్సి వస్తోంది. అదేవిధంగా సంక్షేమ పథకాలవిషయంలో కూడా సమతుల్యత పాటించాల్సిన పరిస్థితి ఉంది. అయితే రాజకీయాల్లో సీనియర్‌గా ఉన్న చంద్రబాబునాయుడు అన్ని పార్టీలతో, వర్గాలతో సమన్వయం చేసుకుంటూ వివాదాలు తలెత్తకుండా ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా అధికారుల బదిలీల కసరత్తు విషయంలో అనేక అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తోంది. పార్టీలపరంగాఆలో చిస్తే తెలుగుదేశం పార్టీ కేడర్ కొంత అసంతృప్తితో ఉన్నారు. కొన్ని నియోజకవర్గాల్లోతెలుగుదేశం పార్టీ విజయం సాధించినా అక్కడ ఆ పార్టీ నేతలకు తగిన ప్రాధాన్యత ఉండటం లేదు. అదేవిధంగా జనసేన అభ్యర్థులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో తెలుగుదేశంపార్టీ కేడర్‌కు,తెలుగుదేశం పార్టీ ఆధీనంలో ఉన్న నియోజకవర్గాల్లో జనసేక కేడర్‌కు న్యాయం జరగడం లేదన్న ఆరోపణలున్నాయి. కొన్ని నియోజకవర్గాల్లో ద్వితీయస్థాయినేతలుపార్టీల అధిష్టానం దృష్టికి తీసు కురావడం జరిగింది. కొన్నిసందర్భాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆనాలోచితంగా చేసిన కొన్ని ప్రకటనలు పార్టీని ఇబ్బందులకు గురిచేశాయి. ముఖ్యంగా బియ్యం అక్రమ రవాణా విషయంలో పవన్ చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీకి ఇబ్బందిగా మారాయి. హోంశాఖ విషయంలో ఆయనచేసిన ప్రకటనలు కొంత గందరగోళానికి దారితీశాయి. చంద్రబాబు చాక చక్యంగా సమస్యలు జటిలం కాకుండా చూస్తున్నారు.

# అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్

**ఎం. రఘునాధ**

చంద్రబాబు సారథ్యంలోనే కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది లోనే అభివృద్ధి సంక్షేమంకు పెద్దపీట వేసింది. గత ఐదేళ్లలో జరిగిన వైసీపీ పాలనను ఎండగట్టి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కదులుతున్నారు. ఇప్పటికీ కొన్ని హామీలను ఆచరణలో పెట్టగా మిగిలిన వాటిని త్వరలోనే అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారుల గుంతలను పూడ్చడంతో హామీలు అమలుకు శ్రీకారం చుట్టారు. సామాజిక పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు పురాతరించడం, ఉచిత ఇసుక, మెగా డీఎస్సీ తాజాగా తల్లికి వందనం హామీలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం ద్వారా 67.27 లక్షల మందికి ప్రయోజనం చేకూరింది. గతంలో ఇసుక కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఉచిత ఇసుక ద్వారా ఎంతో ఉపశమనంలభించింది. వచ్చే ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు కూడా అమలు చేయనున్నారు. అడ్డంకులను అధిగమిస్తూనే హామీలు అమలు దిశగా కదులుతున్నారు. అమరావతి పోలవరం ప్రాజెక్టులను పట్టాలు ఎక్కించారు. రాయలసీమలో ఉద్యాన పంటలలో కోస్తాలో ఆక్వాకల్చర్ ఆయిల్ ఫార్మ్ అభివృద్ధి చేయడంతో పాటు అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుచేయనున్నారు. అలాగే కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. జిందాల్ కంపెనీ వారు స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టమన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కరువు ప్రాంతమైన రాయలసీమలో యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ ఏడాదిలో 9.5లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు ఒప్పందం కుదుర్చుకుంది. వీటి ద్వారాదాదాపు 500000 కోట్లు విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. వీటి ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఉద్యోగాలురాబోతున్నాయి. ఇప్పటివరకు కుదిరిన అన్ని ప్రాజెక్టులు పూర్తి అయితే 8.50 లక్షలు మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయి. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 470 రకాల సేవలను అందిస్తున్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు వికేంద్రీకరణ చేసేందుకు ముఖ్య మంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు 1000 కోట్లతో దెబ్బ తిన్న పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులు మొదలుపెట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 81వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు




సాగునీరు అందించనున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. ఇటీవల జరుగుతున్న ఉపాధ్యాయ బదిలీలు పారదర్శకంగా చేపట్టారు. గతంలో గవర్నమెంట్ ఆర్డర్ల ద్వారా అర్హత కలిగిన ఉపాధ్యాయులకు నష్టం జరిగేది. ఈసారి ఏ ఒక్కరికి గవర్నమెంట్ ఆర్డర్లు ద్వారా బదిలీకి అవకాశం కల్పించలేదు. ఎస్జీటీ టీచర్ల కౌన్సిలింగ్‌లో కూడా ఉపాధ్యాయులు సంఘాలు డిమాండ్ మేరకు మాన్యువల్ ద్వారా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మంత్రి నారాలోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండటం వల్లే ఉపాధ్యాయుల బదిలీలలో న్యాయం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తంఅవుతుంది. విద్యారంగంలో విప్లమాత్మక మార్పులతో శ్రీకారం చుట్టారు. గడిచిన ప్రభుత్వ హయాంలో పలుమార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరిచారు. ముఖ్యంగా ట్రూ అప్ చార్జీలతో పాటు విద్యుత్‌శాఖ అధికారులకు అర్థంకాని రీతిలో రకరకాల చార్జీల పేరుతో పెద్ద ఎత్తున బిల్లులు వేశారు.దీంతో గతంలో వినియోగదారులు ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబం వారు విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఇబ్బందులు పడ్డారు. కరెంటు చార్జీల షాపుతో రాష్ట్రంలో కొన్ని పరిశ్రమలే మూతపడ్డాయి. ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యుత్ ఛార్జీలను క్రమబద్ధీకరించడంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. తాము అధికారంలో ఉన్నన్ని రోజులు విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ముఖ్యమంత్రి ప్రకటించడంతో అటు పారిశ్రామిక నేతలుగృహ వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు. విద్యారంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టారు మెగా డీఎస్సీ ద్వారా 16 వేల పైబడి ఉపాధ్యాయులు ఉద్యోగాలు భర్తీ చేశారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. వైసిపి ప్రభుత్వంలో జరిగిన తప్పులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఎలాంటి అవినీతి అక్రమాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం సహకారంతో నిలబెట్టారు. 11 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమకు అభివృద్ధికి ఇచ్చింది. రాష్ట్రంలో చింతలపూడి వద్ద ఉన్న బొగ్గు నిల్వలను తవ్వకుండానే గ్యాస్ వెలికి తీసే ప్రయత్నం చేయమన్నారు. విశాఖలో మెట్రో ప్రాజెక్టులు పర్యాటక రంగం అభివృద్ధి చేయనున్నారు గతంలో ఇంటింటికి రేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది. ప్రస్తుతం చౌక దుకాణాల ద్వారా బియ్యం ఇతర వస్తువులు ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టారు. మహిళలపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. అంతేకాక గత ప్రభుత్వహయాంలో జరిగిన భూ కుంభకోణాలను వెలికి తీసి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపుతుంది. ఇప్పటికే కొంతమంది అవినీతి కబ్జాదారులు జైలులో ఉన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఉద్యోగుల జీతాలు క్రమబద్ధీకరించడంతోపాటు వారికి రావలసిన బకాయిలు కూడా విడతల వారీగా చెల్లిస్తున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న టిటిడిలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా అన్యమత ప్రచారానికి అడ్డుకట్ట వేయడంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదాలలో నాణ్యత పెంచారు. భక్తులకు ఇచ్చే లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడుతున్నారని సీఎం ప్రకటించడంతో వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే ఈ వ్యవహారంపై వాస్తవాలు వెలుగులోకి రానున్నాయి.రాష్ట్రంలో రహదారులను విస్తరింపచేయనున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి అమరావతికి రోడ్లను అనుసంధాన పనులకు శ్రీకారం చుట్టారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుతోపాటు మరికొన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా రాయలసీమను హైటెక్ పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దనున్నారు. కొప్పర్తి పారిశ్రామిక వాడ ఓర్వకల్లులో డ్రోన్స్ తయారీ కేంద్రం హైటెక్ పరిశ్రమలు లేపాక్షి ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇదేకాక స్పేర్స్ సిటీ, డ్రోన్ సిటీలకు ఏర్పాటు చేస్తే ఆటో మొబైల్ రంగం అభివృద్ధి చెందుతుంది కూటమి నేతలంతా ఒకే మాటగా ముందుకు వెళుతున్నారు. ●

గుజరాత్

# ఆకాశ వీధిలో..

**ఎ.వి.వి ప్రసాద్**

ఆకాశ వీధిలో హాయిగా ఎగిరేవు.. దేశ దేశాలన్ని తిరిగి చూసేవు.. కళాఖండమైన మల్లీశ్వరి చిత్రంలోని ఈ పాట వింటుంటే నిజంగానే చాలా హాయిగా ఉంటుంది విమానంలో ఆకాశ వీధిలో ఎగురుతున్నట్లుగానే. ఆకాశయానం ఎంతో ఆహ్లాదకరమైనదే.. అదే సమయంలో ఎంతో ప్రమాదకరమైనది కూడా. గతగురువారం ( 12, జూన్ ) అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద సంభవించిన దురదృష్టకర సంఘటన తలచుకొంటేనే ఒళ్లు జలదరిస్తుంది ఎవరికైనా. అంతటి భయానక దృశ్యం అది. ఆ దారుణం ఎలా జరిగింది? అందరిలోను ఇదే అంతుపట్టని మథనం. ఎవరికి తోచింది వారు చెబుతూనే ఉంటారు. ఎవరి అవగాహన మేరకు వారు విశ్లేషిస్తూ ఉంటారు. కానీ ఎంతజాగ్రత్తగా పరిశీలించినా ఆ ఘటనలో అర్థం కాని విషయం ఒకటి ఉంది. ఎయిరిండియా బోయింగ్ విమానం ర్యాంప్ నుంచి రన్ వే పైకి వచ్చి టేకాఫ్ అయ్యే దాకా ఎలాంటి 'లోపం' లేదు. అయ్యాక విమా నమే లేదు. అంటే ఆ కొద్ది సెకన్ల టైంలో ఏం జరిగిందన్నదే చిదంబర రహస్యం. టేకాఫ్‌దశలో అవసరమైన స్పీడ్‌ను విమానం అందుకోలేకపోయిందనీ, అందుకే పైకి వెళ్లకుండా కిందకు పడిపోయిందనీ, ఏ దశలోనూ ఈలోపాన్ని ఏ నిపుణులూ గుర్తించలేకపోయారనీ అంటున్నారు. ఇది బాహ్యంగా కనిపించే కారణం. ఏ విమానానికైనా టేకాఫ్ దశ చాలా కీలకం. ఆ దశలో ఏ లోపం ఏర్పడకపోతే గమ్యస్థానానికి చేరడంలో పెద్ద ఇబ్బందులేవీ రావు. విమానంలో సుశిక్షితులైన ఇద్దరు పైలట్లు ఉన్నారు, లండన్ దాకా వెళ్లాలి గనుక ఇంధనం కూడా నిండుగానేఉంది. విమానం బయల్దేరే ముందుగాని, బయల్దేరిన తర్వాత గాని ఎలాంటి ' టెక్నికల్ స్నాగ్'ఎవరూ గుర్తించలేదు. అటువంటప్పుడు అది మరికొన్నిక్షణాలలో కూలిపోతుందని ఎవరనుకుంటారు? ఒకరోజు ముందు అదే విమానం ప్యారిస్ నుంచి ఢిల్లీ వచ్చింది. అప్పుడు దానిలో ఎటువంటి సాంకేతిక లోపం కనిపించలేదు. వివిధ దశలలో క్షుణ్ణంగా తనిఖీలు జరిపిన తర్వాతే ఏ విమానంలోనికైనా ప్రయాణికులను అనుమతిస్తారు. ప్రమాదానికి గురైన 'బోయింగ్ 7878 డ్రీమ్ లైనర్' కూడా ఆ రోజున యధాప్రకారం అన్ని పరీక్షల్లో పాస్ అయిన తర్వాతనే రన్ వే పైకి వచ్చింది. కానీ టేకాఫ్ దశలో '34 సెకండ్ల' లోపునే విమానం కిందకు పడిపోయింది. ప్రమా దం వెనుక ఆ 34 సెకండ్లే అతికీలకం. ఆ దశలోవిమానంలోని రెండు ఇంజిన్లలో ఏర్పడిన 'ఎమర్జెన్సీ' ఏమిటన్నదే అర్థంకాని విషయం.241 మంది బూడిదైపోయారు. కనీసం గుర్తులు కూడా చాలా మందికి మిగలలేదు. ఏ అదృష్టం వల్లనో ఒక్క ప్రయాణికుడు మాత్రం బతికి బట్టకట్టాడు. వైమానిక చరిత్రలోనేఅత్యంత ఘోర ప్రమాదం ఇది. విమానం కిందకు పడిపోయినప్పుడు ఆ సమీపంలోనే ఉన్న మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీ కొనడంతో అక్కడిక్కడ 20 మంది మెడికోలు,



కూలిపోయిన విమానం

తర్వాత గాయాలతో మరో 13మంది మరణించారు.ఇది మరింత దురదృష్టకరమైన విషయం. ఆ విమానంతో గాని, దాని లోపాలతో గాని ఏ సంబంధంలేకపోయినా ఆ విద్యార్థులంతా బలైపోయారు. సాధారణంగా విమానమంటేనే చాలా మంది విఐపిలు ప్రయా ణించే సాధనం గనుక ప్రతి సందర్భంలోనూ అటు వంటి కీలకవ్యక్తులు విమానాల్లో కనిపిస్తూనే ఉంటారు. ముఖ్యంగా రాజకీయ నాయకులు, సినీనటులు, పారిశ్రామికవేత్తలు తరచుగా విమానాల్లోను, ప్రత్యేక విమానాల్లోను హెలికాప్ట ర్లలోను ప్రయాణిస్తూనే ఉంటారు. అలా నిన్నటి బోయింగ్ ఎక్కిబలైపోయిన ముఖ్యుల్లోగుజరాత్ మాజీ ముఖ్యమంత్రివిజయ్ రూపానీ ఒకరు. లండన్‌లో ఉన్న తమకుటుంబ సభ్యుల దగ్గరకు వెళ్లడానికి ఆ విమానం ఎక్కి, కొద్ది క్షణాల్లోనే దానికి బలైపోయారు. విమాన ప్రమాదమ నేది ఏ దశలోను ఎవరూ ఊహించని విధంగానే జరుగుతుంది గనుక ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధగా తనిఖీలు జరుపుతారు. అయినా జరిగిందంటే అనూహ్యమైన లోపమేదో తలెత్తి ఉంటుందను కోవాలి. అది ఏమిటన్నదే తదుపరి పరిశోధనలో తేలవలసి ఉంది. బ్లాక్ బాక్స్ దొరికింది గనుక, కాక్ పిట్ డేటా లభ్యమవుతుంది గనుక లోపమేమిటో బయటపడుతుందనే అనుకోవాలి. మన దేశంలో జరిగిన వివిధ ఆకాశ యాన ప్రమాదాల్లో ఇంతకు ముందు ఎందరో నేతలు, అతి ముఖ్య వ్యక్తులు అలాగే బలైపోయారు.వారు ప్రయాణించిన విమానాలు, హెలికాప్టర్లు అలా ఎందుకు పతనమయ్యాయో కారణాలు ఇప్పటికీ తెలియకుండానే ఉన్నాయి. 1980లో జరిగిన సంజయ్ గాంధీ మరణ ఉదంతం అటువంటిదే. నిజానికి అది చాలా చిన్న విమానమే. అంతకు ముందు అప్పటి కేంద్ర మంత్రి మోహన్ కుమారమంగళం 1973లో ఢిల్లీ సమీపంలోనే జరిగిన విమాన ప్రమాదంలో మరణించారు. 2009లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అప్పటి ఉమ్మడి ఎపి సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అత్యంత విషాదకరంగా కన్నుమూశారు. దానికి ముందు 2002లో అప్పటి లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి మరణం కూడా అటువంటిదే. కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా, అరుణాచల్ సిఎం దోర్జీ ఖండూ, హర్యానా మంత్రి ఒపి జిందాల్ వంటి పలువురు ముఖ్య వ్యక్తులు అటువంటి విమాన ప్రమాదాల్లో మరణించిన వారే. ఎన్నో సంవత్సరాలు గడిచినా వారి ప్రమాదాలకు గల కారణాలేమిటో ఇప్పటికీ స్పష్టంగాతెలియదు. ప్రమాదం జరిగిన కొద్ది రోజుల తర్వాత బ్లాక్‌బాక్స్ వివరాలు కూడా బయటికి ఎవరూ చెప్పరు. మళ్లీ నిర్భయంగా విమానాలు ఎక్కుతూనే ఉంటారు, ఎక్కడో ఒకచోట ఏదో ఒకటి జరగ్గానే మళ్లీ గగ్గోలు పెడుతూంటారు. వైఫల్యం వెనుక కారణం మాత్రం రహస్యం గానే మిగిలిపోతుంది. ఈ ప్రమాదాలను నివారించగలిగే పరిస్థితి రాదా? అనే ప్రశ్నకు ప్రభుత్వాల నుంచే సరైన సమాధానం లభించవలసి ఉంది. ●

ఇరాన్

# పశ్చిమాసియాలో 'ఏకాకి' ఇరాన్ !

**గన్ని మోహన్**

దశాబ్దాలనాటి శత్రుత్వం ఒక్కసారిగా పెల్లుబికింది. ఎప్పటికైనా శత్రుదేశం నుంచి ముప్పు తప్పదనుకున్నదో ఏమో కాని తన చిరకాల మిత్రుడి వెన్నుదన్నుతో ఇజ్రాయిల్ ఇరాన్‌పై విరుచుకుపడింది. అణ్వాయుధాలను తయారు చేస్తోందని గడచిన నాలుగున్నర దశాబ్దాలుగా ఆరోపిస్తూ వస్తున్న ఇజ్రాయెల్ తన శత్రుదేశం ఇరాన్‌పై ఒక్కసారిగా వైమానిక దాడులు చేసింది. 200కి పైగా యుద్ధవిమానాలతో టార్గెట్లను ఛేదించడం తోపాటు అణుతయారీ స్థావరాలు, యురేనియం శుద్ధికేంద్రాలు అన్నింటినీ ధ్వంసం చేసింది. దాడులు ఇలాగే కొనసాగుతాయని, అణ్వాయుధ తయారీ నుంచి విరమించుకోవాలని అమెరికా చెపుతున్నట్లు దౌత్యఒప్పందానికి రాకుంటే భవిష్యత్తులో ప్రపంచ చిత్రపటంలో ఇరాన్ దేశమే కనిపించకుండా చేస్తామని అటు అమెరికా, ఇటు ఇజ్రాయెల్‌లు రెండూ కూడా హెచ్చరిస్తున్నాయి. విస్తీర్ణంలో కానీ, సాయుధ బలగాలపరంగా ఇరాన్ పెద్దదే అయినా వైమానిక రంగంలో ఇజ్రాయెల్ ఆధిపత్యంతో ఉంది. జనాభా పరంగా ఇజ్రాయెల్‌ను ఒక చిన్న దేశంగానే భావించాలి. అయితే అమెరికా సాయంతో అత్యాధునిక వ్యవస్థలన్నింటినీ సమకూర్చుకుంది. నిన్న మొన్నటి వరకూ పాలస్తీనా, గాజాలపై దాడులు చేయడం లెబనాన్, సిరియా, ఈజిప్టు, యెమెన్ దేశాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. ఇప్పుడు దశాబ్దాలుగా చేస్తున్న అణు ఆరోపణలను కార్యరూపంలోకి తెచ్చింది. ఇదంతా కూడా రెండో సారి అధికారంలోకి వచ్చిన ట్రంప్ ఆశీస్సులతోనే జరుగుతున్నాయని ప్రపంచ దేశాలకు తెలియంది కాదు. ఇజ్రాయెల్‌పై నేరుగా కాకపోయినా పరోక్ష యుద్ధం చేస్తూనే ఉన్న ఇరాన్‌కు ఒక్కసారిగా ఈ దాడులు నివ్వెరపోయేలా చేసాయి. అణుశాస్త్ర వేత్తలు, మిలిటరీ చీఫ్‌లు సాయుధ కమాండోల చీఫ్‌లు ఇలా ఒకరేమిటి సుమారు ఎనిమిదిమంది ప్రముఖుల వరకూ తాజా దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన గూఢచార సంస్థ మొస్సాద్ అంతం చేసింది. 200కిపైగా భవనాలు ధ్వంసం కావడంతో పాటు నేరుగా ఇరాన్ పెద్ద అయతుల్లా ఖమైనీ స్థావరం వద్దనే బాంబులు వేసి వణుకు పుట్టించింది. ఏతావాతా ఇరాన్‌ను ఏకాకిని చేసి దారికి తెచ్చుకోవాలన్న అమెరికా వ్యూహానికి ఇప్పుడు ఇజ్రాయెల్ దాడులు మద్దతిస్తున్నట్లుగా కనిపిస్తున్నది. 1971 నుంచే ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేస్తోందని ఇజ్రాయెల్ చేస్తున్న ఫిర్యాదులకు తోడు అంతర్జాతీయ అణు ఇంధన సొసైటీ కూడా ఇరాన్ వద్ద శుద్ధిచేసిన యురేనియం నిల్వలున్నాయని ప్రకటించడంతో ఇక రంగంలోకి అమెరికా దిగింది. ప్రత్యక్ష దాడులకు దిగకపోయినా ఇజ్రాయెల్‌ను వాడుకుంటూ ఇరాన్‌ను నిర్వీర్యంచేసే పరిస్థితిని తెచ్చింది. ఇదే జరిగితే ఇక పశ్చిమాసియా ప్రాంతంలో ఇరాన్ ఏకాకిగా మిగిలిపోయే పరిస్థితి తప్పదు. తాజాగా జరిగిన దాడులు టెహ్రాన్ లోని మోనిరియాతోపాటు నతాంజ్‌లోని ప్రధాన



ఖొమైనీ

అణుశుద్ధి కేంద్రాల వద్ద జరిగింది. సుదీర్ఘకాలంగా ఇరాన్ సరిహద్దుల్లోకి మొత్తం యుద్ధసామగ్రి, సైనిక బలగాలు, వాయుసేన విమానాలను తరలిస్తూ వచ్చిన ఇజ్రాయెల్ సమయం కోసం కాచుకుని కూర్చుది. యుద్ధ విద్యలో ఆరితేరిన మొస్సాద్ ఒక్కసారిగా శుక్రవారం 200 విమానాలతో దాడులు చేసింది. ఇరాన్‌లోని 200కేంద్రాలు లక్ష్యంగా చేసుకుని దాడులుచేసింది. ఇరాన్‌సైనిక స్థావరాలు కూడా తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇప్పటికే ఆంక్షలతో తమ ఆయుధ సంపత్తిని ఆధునీకరించుకోలేకపోతున్న ఇరాన్ కేవలంరష్యా, చైనా వంటి దేశాలు అందిస్తున్న సహకారంతోనే నెట్టుకొస్తోంది. పదేళ్ల నాటి యుద్ధవిమానాలే ఉన్నాయి. అయితే డ్రోన్ల తయారీలో మాత్రం అందె వేసిన చేయిగా నిలిచిన ఇరాన్ తన శత్రుదేశంపైకి 100 డ్రోన్లతో దాడులు చేసి తాము కూడా సిద్ధమేఅన్న సంకేతాలు ఇచ్చింది.మొత్తంగా చూస్తే ఇరాన్‌పై దాడులు అమెరికా ఆశీస్సులు అండదండలతోనే జరిగాయన్నదినగ్నసత్యం. పైకి తమకు సంబంధంలేదని,అది రెండు దేశాల మధ్య నలుగుతున్న చిరకాల వైరం అని చెపుతున్న అమెరికా అణుఒప్పందానికి రావాలని మాత్రం పట్టుబట్టింది. లేని పక్షంలో ఇరాన్‌ను తుడిచిపెట్టేయడం ఖాయమన్న హెచ్చరికలుకూడా సాక్షాత్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేయడం చూస్తే ఇరాన్‌లో ఉన్న అణునిల్వలు, స్థావరాలను సమూలంగా నాశనం చేయాలన్న లక్ష్యం కనిపిస్తోంది. ఇరాన్‌కు దన్నుగా నిలిచిన హెజ్‌బొల్లా, హమాస్, హౌతీ,మిలీషియా వంటి సంస్థలు అయ్యోపాపం అన్నాయే కానీ ఇరాన్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తామన్న ప్రకటనలు కూడా ఏమీ చేయలేదు. కారణం ఇటీవలి కాలంలో ఈ సంస్థలను నిర్వీర్యం చేయడంలో ఇజ్రాయెల్ సత్ఫలితాలు సాధించింది. అందువల్లనే ఇప్పుడు ఇరాన్ మిత్రదేశాలు కూడా అమెరికాను చూసి జంకుతున్నాయి. ఏది ఎలా ఉన్నా 8.8కోట్ల జనాభా ఉన్న ఇరాన్ విస్తీర్ణం పరంగా కూడా 16లక్షల చదరపు కిలోమీటర్లు ఉంది. అదే ఇజ్రాయెల్ మొత్తం జనాభా 90 లక్షలే. 22వేల చదరపు కిలోమీటరు వైశాల్యం పరంగా కూడా చిన్నదే ఇరాన్‌కంటే బలహీనంగా ఉన్నా మిత్రుని ఆశీస్సులతో అత్యాధునిక వ్యవస్థలను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఆరంభం అయిన అప్రకటిత యుద్ధంలో ఇరాన్‌కు మహా అయితే రష్యా ఒక్కటే కనిపిస్తోంది. గల్ఫ్‌దేశాల మిత్ర మండలి ఇప్పటివరకూ నోరుమెదపలేదు. ఇక రష్యా, సిరియాలతోపాటు ఇతర చిన్న దేశాలు మద్దతు ఉన్నా రంగంలోకి వచ్చే పరిస్థితిలేదు. కేవలం రష్యా పైనే ఇప్పుడు ఇరాన్ ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. అణ్వాయుధ ఒప్పందం తమ దేశ భద్రతకు భంగం కలుగకుండా చూసుకుంటూ ఇంధన తయారీకి మాత్రమేనని చెప్పగలిగితే ప్రస్తుతానికి ఇజ్రాయెల్‌ను కట్టడి చేసుకునే పరిస్థితిఉంటుంది.అలా కాకుంటే ఈ అణువిధ్వంసంతో ఇరాన్ పశ్చి మాసియాలో ఏకాకిగా మిగిలిపోయే ప్రమాదం సమీపిస్తోందని ఆ దేశ పాలకులు, అగ్రనేతలు గ్రహించాలి. ●

# పాకిస్థాన్‌కు తీవ్రవాద వ్యతిరేక కమిటీ నాయకత్వం ఎలా ఇస్తారు?

**యేచన్ చంద్ర శేఖర్**

ఒక పక్క 22 ఏప్రిల్ 2025న కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది అమాయక పర్యాటకుల ప్రాణాలను పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న నేపథ్యంలో ఆ దేశం తీవ్రవాదులకు వెన్నుదన్నుగా నిలుస్తూ ఏ విధంగా తీవ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదో ప్రపంచానికి తెలియచెప్పేందుకు భారతదేశం తీవ్రంగా కృషిచేస్తున్న సమయంలో, పాకిస్థాన్ ఏకంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యుఎన్‌ఎస్‌సి) ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌కు వైస్ చైర్‌పర్సన్‌గా ఎంపికైంది. గయానా, రష్యాలు కూడా ఈ కమిటీకి వైస్‌చైర్‌పర్సన్‌లుగా వ్యవహరిస్తాయి. దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు పాకిస్థాన్ శిక్షణనిచ్చి, సహాయం అందించిందని భారతదేశం పేర్కొంది. కాగా, పాకిస్థాన్ అధ్యక్షత వహించనున్న 1988ఆంక్షల కమిటీ, 31 డిసెంబర్ 2025 వరకు తాలిబాన్‌లపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆంక్షలను పర్యవేక్షిస్తుంది. అయితే, ప్రస్తుత సభ్య దేశాల మధ్య ఏకాభిప్రాయం ఆధారంగా భద్రతా మండలి ఈ నియామకాలను చేస్తుంది. 1988 ఆంక్షల కమిటీ ఉగ్రవాద నిరోధక కమిటీ రెండూ ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి అనుబంధ సంస్థలు. భద్రతా మండలిలోని శాశ్వత శాశ్వతేతర సభ్యులు వార్షిక ప్రాతిపదికన సభ్యులుగా ఎంపికకాబడే క్రమంలో పాకిస్థాన్ జనవరి 1, 2025 నుండి డిసెంబర్ 31, 2026 వరకు ఐకాస భద్రతా మండలిలో శాశ్వతేతర స్థానానికి ఎన్నికైంది. పాకిస్థాన్ భద్రతా మండలి తాలిబాన్ ఆంక్షల కమిటీకి అధ్యక్షత వహించడమే కాకుండా, డాక్యుమెంటేషన్ ఇతర విధానపరమైన ప్రశ్నలు,సాధారణ భద్రతా మండలి ఆంక్షల సమస్యలపై అనధికారిక వర్కింగ్ గ్రూపులకు సహఅధ్యక్షుడిగా కూడా ఉంటుంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 25 మంది పర్యాటకులు ఒక కాశ్మీరీ స్థానికుడు మరణించిన దాదాపు నెలన్నర రోజుల తర్వాత ఈ ఐకాస భద్రతా మండలి అనుబంధ సంస్థలకు పాకిస్థాన్ నియామకం జరగడం గమనార్హం. కాశ్మీర్ ఇతర ప్రాంతాలలో ఉగ్రవాద గ్రూపులకు శిక్షణ, ఆయుధాలు మద్దతు అందించడంలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని చారిత్రక వాదనలను ఉటంకిస్తూ, భారతదేశం పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా అభివర్ణిస్తుంది. లష్కరే తోయిబా, జైషేఏమొహమ్మద్‌తో పాటు ఇతర ప్రాంతాలలో చురుకుగా ఉన్న గ్రూపులతోసహా వివిధ ఉగ్రవాద గ్రూపులకు పాకిస్థాన్ నిరంతర మద్దతు అందిస్తున్నదని భారతదేశం ఆరోపణ.ఇది పాకిస్థాన్ ప్రత్యక్షంగా పాల్గొనే ప్రాక్సీయుద్ధం అని పేర్కొంది.పాకిస్థాన్ సైన్యంఐఎస్ఐ ఉగ్రవాదులకు రహస్యంగా శిక్షణ, నిధులు లాజిస్టికల్ మద్దతు అందిస్తుందని భారతదేశం ఆరోపిస్తోంది. కేవలం ఆరోపణలే కాదు, అమెరికా సీల్స్ అంతమొందించే వరకు ఒసామా బిన్‌లాడెన్ పాకిస్థాన్‌లోని అబోటాబాద్‌లో సుదీర్ఘకాలం పాటు తలదాచుకోవడం భారతదేశ వాదనకు మద్దతుగా నిలుస్తున్నది. 1993ముంబాయి పేలుళ్ళ సూత్రధారి, అంతర్జాతీయ నేరగాడుఅండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు పాకిస్థాన్ ఆశ్రయం కల్పించిందని భారత్ చాలా కాలంగా కొన్ని ఆధారాలతో సహా ఆరోపిస్తుండగా పాకిస్థాన్ మాత్రం అతనికి ఆశ్రయం కల్పించిన విషయాన్ని అధికారికంగా తిరస్కరిస్తూ వస్తోంది. అల్‌ఖైదా నాయకుడుఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్‌లోని అబోటాబాద్‌లో సంవత్సరాల తరబడి తలదాచుకున్నాడు. దుర్భేధ్యమైన రహస్య స్థావరంలో తిష్టవేసిన ఈ అంతర్జాతీయ తీవ్రవాదిని ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి మే 2011లో అమెరికా నేవీ సీల్స్ అంతమొందించింది. డిసెంబర్ 24, 1999 మధ్యాహ్నం నేపాల్‌లోని ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి 179 మంది ప్రయాణికులు 11 మంది సిబ్బందితో న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రయాణిస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐదుగురు సాయుధ ఉగ్రవాదులు హైజాక్ చేసి ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు మళ్లించి బందీలుగా ఉన్న ప్రయాణీకుల విడుదలకు బదులుగా ముగ్గురు పేరుమోసిన ఉగ్రవాదులను విడిపించుకుపోవడం వెనుక ప్రధాన సూత్రధారి జమాత్‌ఉద్‌దవా నాయకుడు మసూద్ అజార్‌కు కూడా పాకిస్థాన్ ఆశ్రయం కల్పించింది. 22 ఏప్రిల్ 2025 నాటి పహల్గామ్



ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7, 2025న భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌సహా పాకిస్థాన్‌లోని తొమ్మిది తీవ్రవాద శిక్షణా కేంద్రాలపై భారత వైమానిక దళం దాడి జరుపగా బహవల్‌పూర్‌లో అజార్ మరణించాడు. ఇంత జరుగుతున్నా, పాకిస్థాన్ మాత్రం భారత్ ఆరోపణలను ఖండిస్తూ దొంగ తానే దొంగ, దొంగ" అని అరిచినట్లు, తానే ఉగ్రవాద బాధితురాలని దొంగ ఏడుపులు ఏడుస్తోంది. అయితే భారతదేశం మాత్రం పాకిస్థాన్ తన స్వీయ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని కప్పిపుచ్చుకునేందుకు, తన అమాయకత్వాన్ని ప్రపంచం ముందు చాటుకునేందుకు చేస్తున్న కుటీల పన్నాగమని పేర్కొంటోంది. పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం పాకిస్థాన్‌పై, ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్యుల ముందు తన దౌత్యపరమైన వాదనను వినిపిస్తోంది. ఉగ్రదాడి తర్వాత భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ సంబంధిత సభ్య దేశాలలోని (పాకిస్థాన్, చైనాసోమాలియా మినహా) తన సహచరులతో మాట్లాడంతోపాటు భారతదేశం వాదనను సమర్పించారు. అలాగే, ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల నేతృత్వంలోని ఏడు అఖిలపక్ష ప్రతినిధులను పాకిస్థాన్ చైనా మినహా అన్ని ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్య దేశాల రాజధానులకు పంపింది. 2026,2027 మధ్య రెండేళ్ల కాలానికి జూన్ 3న శాశ్వతం కాని స్థానాలను భర్తీ చేసేందుకు ఎన్నికైన ఐదు దేశాలు బహ్రెయిన్, కొలంబియా, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, లాట్వియా లైబీరియాలను కూడా అఖిలపక్ష ప్రతినిధుల బృందం సందర్శించింది. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రతినిధుల బృందం తాము పర్యటించిన దేశాలలో పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేయడంలో ఎలాంటి అవకాశాన్ని వదలడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఐక్యరాజ్య సమితి నిషేధించిన ఉగ్రవాదులు సంస్థలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తుందని భారతదేశం అంతర్జాతీయ సమాజానికి నిరంతరం గుర్తుచేస్తూనే ఉంది. పాకిస్థాన్ మద్దతుతో నడుస్తున్న ఉగ్రవాదం వల్ల భారతదేశం ఎదుర్కొంటున్న ముప్పు ఉగ్రవాదంపై భారతదేశం దృఢ సంకల్పం గురించి వివరించడానికి అమెరికాకు తరలివెళ్ళిన అఖిలపక్ష పార్లమెంటరీప్రతినిధి బృందానికి థరూర్ నాయకత్వం వహిస్తున్నారు. అమెరికాలోని రాయబార కార్యాలయంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందం థింక్ ట్యాంకర్లు యువనిపుణులతో జరిపిన సంభాషణ సందర్భంగా, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి రెండు ఆంక్షల కమిటీలకు పాకిస్థాన్ అధ్యక్షత వహించడం గురించి థరూర్‌ను అడిగారు. అందుకు ప్రతిస్పందిస్తూ "ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం బలమైన వైఖరిని ప్రస్తావిస్తూ, ఐక్యరాజ్యసమితి కమిటీలలో పాకిస్థాన్ పాత్ర ఆచరణాత్మకంగా పరిమితమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది" అని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. సాధారణంగాఐక్యరాజ్య సమితి భద్రతా మండలి కమిటీలన్నీ ఏకాభిప్రాయంతో పని చేస్తాయి కాబట్టి ఇతరదేశాలు వ్యతిరేకించే లేదా ఇతర దేశాలు అనుకూలంగా లేని ఏదైనా తీర్మానాన్ని కమిటీ ఛైర్మన్ ఏకపక్షంగా ఆమోదించడం నిజంగా సాధ్యం కాదు అని ఆయన ఈ సంభాషణ సందర్భంగా అన్నారు. కీలకమైన ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక ప్యానెల్‌లకు పాకిస్థాన్ ఎంపిక కావడంతో, ఆదేశం భారతదేశాన్ని, ముఖ్యంగా బలూచిస్తాన్‌లో ఉగ్రవాదానికి మూలంగా చిత్రీకరించే ప్రమాదం పొంచిఉంది. అంతేకాదు, బలూచిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలపై ఉగ్రవాద నిరోధకకమిటీ భారతదేశాన్ని నివేదికలను కోరేఅవకాశం కూడా లేకపోలేదు. భారతదేశానికి ఇది ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికీ, అల్జీరియా కమిటీకి అధ్యక్షత వహించడం, ఫ్రాన్స్ రష్యా కూడా పాకిస్థాన్‌తో పాటు వైస్‌చైర్‌పర్సన్‌లుగా ఉండడంతో పాకిస్థాన్ కదలికలను అదుపులో ఉంచడానికి ఈ రెండు మిత్రదేశాల ద్వారా మనకు కొంత ఊరట లభించవచ్చు.తాలిబాన్ ఆంక్షల కమిటీలో కూడా మన మిత్ర దేశాలైన గయానా రష్యా వైస్‌చైర్‌పర్సన్‌లుగా ఉన్నాయి. ఆంక్షలపై వర్కింగ్ గ్రూప్‌లో గ్రీస్ సహచైర్‌పర్సన్‌గా ఉంది.పాకిస్థాన్‌కు చెందిన అనేక మంది ఉగ్రవాదులను శిక్షించేందు కు భారతదేశం కృషిచేస్తుండగా, బీజింగ్ ఇస్లామాబాద్ అటువంటి చర్యలను అడ్డుకుంటున్నందున ఇది చాలా ముఖ్యం. అయితే, భారత్ పై పాకిస్థాన్ వ్యతిరేక ప్రచారాన్ని అదుపులో ఉంచడానికి సహచైర్‌పర్సన్‌లు, వైస్‌చైర్‌పర్సన్‌లుతనిఖీ, సమతుల్య వ్యవస్థగా కలిసివస్తాయని భారత్ ఆశిస్తోంది. ●

సాహితీ
గత వారంలో పుస్తక సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

15-6-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 134 పేజీలు: 10+4 వెల: 8.00

అవినీతిపరులపై కొరడా
సిఎం చంద్రబాబు హెచ్చరిక 6లో

'అనంత'లో దివ్యాంగుల
రాష్ట్రస్థాయి యోగా 7లో

## 'నీట్'లో మెరిసిన తెలుగు సత్తా



మహేష్‌కుమార్
మొదటి ర్యాంక్



జీవన్‌సాయికుమార్
18వ ర్యాంక్

### టాప్-100లో 11 ర్యాంకులు కైవసం

### తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్‌కు 18వ ర్యాంకు

### ఎపికి చెందిన దర్బా కార్తీక్‌రామ్‌కు 19వ ర్యాంకు

### రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ ర్యాంక్

### ఫలితాలను వెల్లడించిన ఎన్‌టిఎ

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త:** ఎంబిబిఎస్, బిడిఎస్ వంటి వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) యుజి-2025లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. అయితే టాప్-10లో ఎవరూ లేకపోయి నప్పటికీ 18వ ర్యాంక్‌ను తెలంగాణ విద్యార్థి, 19వ ర్యాంక్‌ను ఏపీ విద్యార్థి సాధించడమే కాకుండా టాప్-100లో 11 ర్యాంకులను తెలుగు విద్యార్థులు సొంతం చేసుకున్నారు. రాజస్థాన్‌కి చెందిన మహేష్ కుమార్ ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించగా మధ్యప్రదేశ్‌కిచెందిన ఉత్కర్ష్ 2వ ర్యాంక్‌ను,మహారాష్ట్రకి చెందిన కృషంగ్ జోషి 3వ ర్యాంక్ సొంతం చేసుకున్నాడు. నీట్(యుజి)-2025 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) శనివారం ప్రకటించింది. మొదటి ఫైనల్ కీని విడుదల చేసిన ఎన్‌టిఏ.. అనంతరం తుది ఫలితాలను విడుదల చేసింది. తుది ఫతితాల్లో రాజస్థాన్‌కి చెందిన మహేష్ కుమార్ 99.9999 పర్సంటైల్‌తో ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సాధించాడు. నీట్-2025 పరీక్ష మే 4న దేశవ్యాప్తంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌కు చెందిన మహేశ్‌కుమార్ అలిండియా ఫస్ట్ >>6

# సుపరిపాలనలో తొలి అడుగు



## 23 నుంచి నెలరోజులు నాయకుల ఇంటింటి ప్రచారం

### లీడర్ నుంచి కేడర్ దాకా అంతా విజయయాత్ర

### జులైలో కార్యకర్తలు, నేతలకు శిక్షణ తరగతులు

### ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు

**విజయవాడ.జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 23నుంచి నెల రోజుల పాటు నాయకులు ఇంటింటికి వెళ్లాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాల్ని వివరించాలని దిశానిర్దేశం చేశారు. లీడర్ నుంచి క్యాడర్ వరకు ఈ విజయ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శనివారం ఆయన మంత్రులతో వర్చువల్‌గా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగంగా తల్లికివందన అమలులోకి తీసుకుని వచ్చారు. ఇంటికి ఎంత మంది పిల్లలుంటే అందరికి పథకం వర్తింప చేస్తున్నామన్నారు.జులైలో కార్యకర్తలు, నేతలకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వైఎస్సార్‌సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టాల్సిన బాధ్యత నేతలదేనని సీఎం స్పష్టంచేశారు.

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు సహా గ్రామస్థాయి కార్యకర్తల వరకు అందరితో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మహానాడు విజయవంతమైందని సేదతీరొద్దని చెప్పారు. పార్టీ సంస్థాగత కమిటీలు పూర్తి చేయాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అందరి అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకొని కమిటీల్లో స్థానం కల్పించాలని సూచించారు. కుటుంబ సాధికార సారథిగా ఉంటేనే ఎవరికైనా పదవులని ఆయన తేల్చి చెప్పారు. అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నాం. పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే.మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.

ఈ లక్ష్యాలనువేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప...విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడి గుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను. హైదరాబాద్‌లో తాను అభివృద్ధి చేసిన జినోమ్ వ్యాలీలో ఇప్పుడు 700కంపెనీలు కార్యకలాపాలు సాగిస్తున్నాయని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఇదే స్ఫూర్తితో అత్యుత్తమ పాలసీలను ఏపీలో అమలు చేయాలనేది తమ విధానమని ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సుల స్థానంలో 11 వేలకు పైగా ఈవీ బస్సులను ప్రవేశ పెట్టాలని భావిస్తున్నట్టు, అలాగే రాష్ట్రంలోని అన్ని బస్‌స్టేషన్లపైనా రూఫ్ టాప్ సోలార్ పవర్ >>6



## జి-7 సదస్సుకు ప్రధాని మోడీ

### నేటినుంచి మూడు దేశాల పర్యటన

**న్యూఢిల్లీ,జూన్ 14:** ప్రధాని నరేంద్రమోడీ ఆదివారంనుంచి మూడుదేశాల్లో పర్యటనకు బయలుదేరుతున్నారు. సైప్రస్, కెనడా, క్రోయేషియాదేశాల్లో ప్రధాని పర్యటిస్తారు. కెనడాలో జరిగే జి7 దేశాల కూటమి సదస్సుకు హాజరయ్యే మోడీ ఇండోక్రోయేషియా సంబంధాలను మరింత పెంపొందింపచేసేందుకు క్రోయేషియాలో కూడా పర్యటిస్తారు. మోడీ పర్యటన 15వ తేదీ సైప్రస్‌తో ప్రారంభం అవుతుంది. 15,16 తేదీల్లో జరిగే ఈపర్యటనలో సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టో డౌలిడ్స్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన సాగుతుంది. మధ్యప్రాచ్యదేశంలో గడచిన రెండు దశాబ్దాల్లో భారత ప్రధాని జరుపుతున్న మొదటి పర్యటన అని విదేశాంగ శాఖ ప్రకటించింది. రాజధాని నికో సియాలో మోడీ అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారు. లిమాస్సాల్‌లో వాణిజ్య పారిశ్రామిక >>6

# సినీ పరిశ్రమను గౌరవిస్తాం

### తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డ్ ప్రదాన కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్

### పరిశ్రమ సంప్రదిస్తే అన్ని వసతులు కల్పిస్తాం

### ఎన్టీఆర్ నేషనల్ ఫిలిం అవార్డును అందుకొన్న 'పద్మభూషణ్' బాలకృష్ణ

### ఉత్తమనటుడుగా అల్లు అర్జున్, నటిగా నివేదా థామస్



శనివారం హైదరాబాద్‌లో జరిగిన గద్దర్ ఫిలిం అవార్డుల వేడుకలో ఎన్టీఆర్ పురస్కారం అందుకుంటున్న బాలకృష్ణ, ఉత్తమనటుడుగా అర్జున్, ఉత్తమనటి నివేదా థామస్. చిత్రంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, డి.సిఎం భట్టి విక్రమార్క, తెలంగాణ ఫిలించాంబర్ చైర్మన్ దిల్‌రాజు ఉన్నారు.

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్13:** ఐటీ పరిశ్రమలాగే సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 2047 విజన్ డాక్యుమెంట్‌లో సినీ పరిశ్రమ అభివృద్ధికి ఒక అధ్యాయం ఉంటుందని ప్రకటించారు. 2047 నాటికి రాష్ట్ర ఏకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం హైటెక్స్ వేదికగా జరిగిన తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక సినీ తారల తళుకుబెళుకులతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పాల్గొని సినీ ప్రముఖులకు గద్దర్ ఫిల్మ్ అవార్డులను అందజేశారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సినీ పరిశ్రమను గౌరవించి 1964లో నంది అవార్డులు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకుందని గుర్తుచేశారు. ఆ అనవాయితీ ఉమ్మడి రాష్ట్రంలో కొనసాగిందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తరువాత ఇవాళ గద్దర్ పేరుతో అవార్డులు అందిస్తున్నామని చెప్పారు. భారతీయ సినీ పరిశ్రమ అంటే తెలుగు సినీ పరిశ్రమ, తెలుగుసినీపరిశ్రమకు హైదరాబాద్ వేదికని మీరు >>6



శనివారం తల్లికి వందనం పథకంపై ఆర్థికమంత్రి పయ్యావులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్

## తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి 'వందనం' జమ

### ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్‌తో మంత్రి లోకేష్ సమీక్ష

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సందర్భంగా ఈ నెలనుంచి ప్రారంభించిన బాబు సూపర్ సిక్స్‌హామీ తల్లికి వందనం పథకం అమలు జరుగుతున్న తీరుపై ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ, జీఎస్ డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది తల్లుల అకౌంట్‌లలో నిధుల జమ అయ్యాయో వివరాలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఆర్బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్‌యాక్టివ్‌గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు మెసేజ్‌లుపంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా అకౌంట్ లో జమచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి గౌతమ్ అల్లాడతో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఇంటర్మీడియట్ >>6



## నెల్లూరు జిల్లాలో హవాలా డబ్బు రూ.3కోట్లు పట్టివేత

**ఆత్మకూరు (నెల్లూరు), జూన్ 14, ప్రభాతవార్త :** ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరుజిల్లా మర్రిపాడు మండలం జిల్లా సరిహద్దు ప్రాంతంలో హవాలా తాలూకా కారులో తరలిస్తున్న నగదును పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. గుజరాత్ అహ్మదాబాద్‌కు చెందిన ఒక వ్యాపారి ఢిల్లీ కేంద్రంగా చెన్నైకి ఈనగదును కారులో తరలిస్తుండగా ఆ కారు డ్రైవర్ గుమస్తాతో కలిసి ఈ నగదును చోరీ చేయడం జరిగింది. దీంతో ఒక్కసారిగా నెల్లూరు జిల్లాలో ఈ వ్యవహారం తీవ్ర సంచలనం కలిగించింది. గుజరాత్ వ్యాపారి ఢిల్లీ కేంద్రంగా ఈకార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు పోలీసు వర్గాలకు సమాచారం అందింది. గత రెండురోజుల క్రితం మధ్యప్రదేశ్‌కు చెందిన టిఆర్‌ఇ రిజిస్ట్రేషన్ కారులో 4కోట్ల 50లక్షల రూపాయల నగదును చెన్నైకి తరలించేందుకు ఏర్పాటుచేశారు. ఆకారు జిల్లా సరిహద్దు ప్రాంతంలోని ప్రాంతానికి చేరుకునే సమయంలో జిపిఎస్ సిగ్నల్‌కట్ కావడం, కారు డ్రైవర్, కారులో ఉన్న >>6



శనివారం దామలచెరువు మార్కెట్‌యార్డులో మంత్రి అచ్చెన్నాయుడిని సన్మానిస్తున్న రైతులు

# మామిడి రైతుకు ప్రభుత్వం అండ

### గిట్టుబాటు ధరకు అదనంగా రూ.4లు

### వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు

**పాకాల, జూన్ 14 ప్రభాతవార్త:** మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా వుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, దామలచెరువులో శనివారం మంత్రి రైతులతో ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లాలో అతిపెద్ద మామిడి మార్కెట్ దామలచెరువులోని మామిడి రైతులు ఆందోళన చెందవద్దఅన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గిట్టుబాటు ధర కల్పిం చడంలో ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. రాష్ట్రంలో 4 లక్షల కుటుంబాలు మామిడి పంటపై >>6

### అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై

## ఐదుగురు సభ్యుల కమిటీ

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరికొంతమంది సభ్యులనూ చేరుస్తామన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు. విమాన ప్రమాదం జరిగిన తర్వాత బోయింగ్ 787 సిరీస్ విమానాలను విస్తృతంగా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని మేము భావించామన్నారు. బోయింగ్ 787 విమానాల కోసం విస్తృత నిఘా చేయాలని డీజీసీఏ కూడా ఆదేశించింది. ఈ రోజు మన భారతీయ విమాన సముదాయంలో 34 బోయింగ్ 787 విమానాలు ఉన్నాయి. వాటిలో 8 విమానాలను ఇప్పటికే తనిఖీచేశాం. మిగతావాటిని త్వరలో తనిఖీ చేస్తాం. విమాన ప్రమాదంపై >>6




### మూడు నెలల్లో దర్యాప్తు నివేదిక

### బ్లాక్‌బాక్స్ విశ్లేషణతో అన్ని విషయాలు వెలుగులోకి: కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

## సిఎంతో నేటి సినిమా ప్రతినిధుల భేటీ వాయిదా

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబుతో తెలుగుచలనచిత్ర పరిశ్రమ పెద్దలతో జరుపతలపెట్టిన సమావేశం వాయిదా పడినట్లు కీలక సమాచారం. ఆదివారం ఈ సమావేశం జరుగుతున్నట్లు తొలుత ప్రచారం జరిగింది. నిర్మాతలు, దర్శకులు,నటులు, 'మా' ప్రతినిధులతో రేపు సాయంత్రం సిఎం క్యాంప్ కార్యాలయంలో జరగాల్సిన భేటీ వాయిదా పడింది. నిజానికి చలనచిత్ర పరిశ్రమకు చెందిన అతిరథ మహారథ నటులు,దర్శకులు,నిర్మాతల మండలి ప్రముఖులు భేటీకి రావాల్సిన వారిలో ఎక్కువమంది షూటింగ్‌ల రీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండడంతో సమావేశం వాయిదా పడినట్లు చెబుతున్నారు. సినిమారంగంలోని పలు విభాగాల్లోని ముఖ్యమైన వారుఅందుబాటు లో లేకపోవడంతో మీటింగ్‌రద్దయినట్లు సమాచారం.ఇందుకు సంబంధించి సీఎంవో నుంచి అధికారిక ప్రకటన రాత్రికి విడుదలయ్యే వీలుంది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలి

## - కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం జూన్ 14 ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించి ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎంటర్ పెన్యూర్ యాక్షన్ ప్లాన్ (%జూఖ్రా%) అమలుపై మెప్మా అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వం అనేక స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని దీన్ని సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యానికి అనువైన యూనిట్ల స్థాపించి ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులకు కొత్తగా బ్యాంకు లింకేజీ ద్వారా జీవనోపాధి యూనిట్లు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఉన్న యూనిట్ లను విస్తరించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. రేపిడో బైక్స్, తృప్తి క్యాంటీన్లు, అమృత మిత్ర, టూరిజం సర్వీసెస్ ఏర్పాటుకు కొత్తగా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఎంటర్ పెన్యూర్ యాక్షన్ ప్లాన్ నూరు శాతం అమలు చేసి లక్ష్యసాధనకు సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించా లన్నారు. ఈ గూగుల్ మీట్లో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రియంవద, ఏవో హెబ్సిబా, జీవనోపాధి నిపుణులు సిహెచ్. నానిబాబు, జిల్లాలోని మున్సిపల్ కార్యాలయాల సిటీ మిషన్ మేనేజర్లు, కమ్యూనిటీ



ఆర్గనైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత - మంత్రి కొలుసు పార్థసారధి

**ఏలూరు ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , కుటుంబంలో చదువుకునే ప్రతీ ఒక్కరికీ 'తల్లికి వందనం' పథకం వర్తింపజేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం "తల్లికి వందనం పథకం" లబ్ధిదారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ఇచ్చిందని ఈరోజు రాష్ట్రంలో తల్లులందరు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎందరు పిల్లలు ఉన్న అమ్మబడి పథకం ద్వారా కుటుంబంలో ఒకరికి మాత్రమే మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింపజేశారని అన్నారు. ఇప్పటికీ వైసీపీ నాయకులు తమ పథకాన్ని కాపీ కొట్టారు అంటున్నారని పథకాలకు రూపకర్త అన్న డాక్టర్ నందమూరి తారక రామారావు ని ఆ పథకాలే రూపురేఖలు మార్చుకొని ఈ రకంగా తయారయ్యాయని ఇప్పటికైనా విమర్శలు మానుకుంటే మంచిదని సూచించారు.
వైసిపి ప్రభుత్వంలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మబడి పథకం వర్తింపజేశారని ఇప్పుడు తల్లికి వందనం పథకం ద్వారా దాదాపు 65 లక్షల మందికి ఈ పథకం ద్వారా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులుతో



విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గంలో ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు,ఒక్కొక్క ఇంట్లో ముగ్గురు చొప్పున తల్లికి వందనం తమ ఖాతాల్లో జమ అయిన కుటుంబాలు చాలా ఉన్నాయని చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఆగస్టు 15 తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామన్నారు, ఇప్పటికే ఉచిత గ్యాస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు, త్వరలో అన్నదాతా సుఖీభవ కార్యక్రమం కింద రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు. సూపర్6 లో ఇచ్చిన హామీలన్నీ ప్రజల ఆకాంక్షల మేరకు హామీలన్నీ నెరవేర్చి వారి సంతోషానికి అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వం మాది అని మంత్రి అన్నారు.

# లక్ష్మనేశ్వరంలో ఉత్సాహంగా ఏరువాక - పాల్గొన్న కూటమి నేతలు

## రైతుల ఖాతాల్లోకి త్వరలో పంట సాయం - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే నాయకర్

**నరసాపురం.... ప్రభాత వార్త :**%ళ21:22, 14/06/ 2025రి ఋఖుతీష్ఘు దీబతీశీ%: నరసాపురం మండలంలో లక్ష్మనేశ్వరం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నరసాపురం వ్యవసాయ శాఖ అనిల్ కుమారీ అధ్యక్షతన ఏరువాక పౌర్ణమి మరియు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం (%=ఖవ్%) ద్వారా వ్యవసాయ యంత్రపరికరాలు రాయితీ పై రైతులుకు . ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకర్ మాట్లాడుతూ ముందుగా రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి ఏరువాక పౌర్ణమి యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. ఏరువాక పౌర్ణమి రైతులకు సంబంధించిన అతి పెద్ద పండుగ అని తొలకరి జల్లుల ఆగమనంలో రైతులు ఆనందోత్సాహాల మధ్య అరక దున్నడం మొదలు పెడతారని దీన్ని రైతులు సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారని అన్నారు నరసాపురం మొగల్తూరు మండలాల్లోని వివిధ గ్రామాలలో రైతులకు రాయితీపై కృషి టాక్టర్లు, రోటావెటరులు,లెవెలింగ్ బ్లేడ్ లు,పవర్ స్ప్రేయర్లు బ్యాటరీ ప్రేయర్లు 33 మందికి గాను రూ. 14 లక్షల 32వేల 810 విలువగల వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు అన్నదాత సుఖీభవ మరియు



పిఎం కిసాన్ సంబంధించి రైతుల ఖాతాలకు త్వరలో రైతు కుటుంబానికి ఒక్కింటికి 20వేల రూపాయలు చొప్పున రైతుల ఖాతాలో త్వరలో జమ చేయడం జరుగుతుందని కావున రైతులందరూ ఈ కేవైసీ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలలో చేయించుకోవాలని కోరారు ప్రభుత్వ సలహాదారు మరియు





మాజీ శాసన మండల చైర్మన్ ఎం ఏ.షరీఫ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఎంతో వేగంగా అమలు చేసిందని తల్లికి వందనం ద్వారా ఇచ్చే సొమ్మును విద్యా సంవత్సరం ఆరంభంలో ఇవ్వటం తల్లిదండ్రులకు విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు., టిడిపి నియోజకవర్గపు ఇంచార్జ్ పోత్తూరు రామరాజు , జిల్లా నీటి సంఘం ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ గుబ్బల మారాజు , కోటిపల్లి వెంకటేశ్వరరావు వలవల నాని మైల వసంతరావు కొల్లు పెద్దిరాజు వాతాడి ఉమామహేశ్వరరావు , వాతాడి కనకరాజు మరియు ఎన్డీఏ కూటమి ప్రజా ప్రతినిధులు నరసాపురం మరియు మొగల్తూరు మండలాల వ్యవసాయ అధికారులు, కార్యకర్తలు రైతులు మరియు వ్యవసాయ సిబ్బంది జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతం

**కాళ్ల జూన్ 14 (ప్రభాతవార్త) :** జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్నాయని దీనికి జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా యంత్రాంగం కృషి ఎంతగానో ఉందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. మండలంలోని పెదఅమిరం రాధాకృష్ణ కన్వెన్షన్ నందు ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగబ్యాసన కార్యక్రమంలో కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, యోగ శిక్షకులు ఇచ్చిన యోగ అభ్యాసన కార్యక్రమంలో పాల్గొని యోగబ్యాసాలను చేశారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లాలో8.50 లక్షల మంది యోగ రిజిస్ట్రేషన్లు చేసుకోవడం సంతోషమన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా దేశంలో అన్ని రాష్ట్రాలలో యోగా కార్యక్రమాలు జరుగుతున్నాయని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక ఛాలెంజీగా తీసుకుని యోగాంధ్ర పేరుతో మన రాష్ట్రంలో నెలరోజులు పాటు యోగ కార్యక్రమాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. యోగాఅభ్యసనాలు ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు మనం చేస్తున్న వృత్తిలో మంచి విజయాలను సాధించవచ్చన్నారు. యోగా ఒక రోజు కార్యక్రమం కాదని నిరంతరం ప్రక్రియ అని ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించుకుని యోగా ఆసనాలు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21వ తేదీన విశాఖపట్నం కార్యక్రమంలో మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాల్గొనుట శుభపరిణామం అన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను రాష్ట్ర వ్యాప్తంగా మే 21వ తేదీ నుండి యోగా అభ్యసన కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రావన్నారు. ప్రతి ఒక్కరు ఒక యోగ ప్రాధాన్యతను తెలుసుకొని అనుసరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలో మే 21 నుంచి యోగ అభ్యాసాలలో పాల్గొంటున్న జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు జూన్ 21 న జరిగే 2025 యోగాంధ్ర కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా లోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టీ.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు, పిల్లలు యోగా



దైవానందిక జీవితంలో ప్రతిరోజు జరిగే యోగాబ్యాసాలలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరుగుతుందన్నారు. కాళ్ల మండలం బొండాడ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులు చేసిన యోగ అభ్యాసనాలలో సూర్య నమస్కారాలను శాసనసభ ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తదితరులు తిలకించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ అప్పారావు, యోగ డెమోలు ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు, పి.రోహిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లికివందనంతో చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి -సిర్రా బాలాజీ



**పెనుమంట్ర, (ఆచంట), జూన్-14, ప్రభాతవార్త:** తల్లికి వందనంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చరిత్ర సృష్టించారని ఆచంట నియోజకవర్గ టిడిపి యువ నాయకులు సిర్రా బాలాజీ అన్నారు. శనివారం ఆయన ఆచంటలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో కీలకమైన తల్లికి వందనం పథకం అమలయ్యేసరికి పేటీఎం గొర్రెలకు, వైసీపీ నాయకులకు గొంతులో పచ్చి వెలక్కాయ పడిందన్నారు. దానితో ఏమి మాట్లాడాలో తెలీక అవాకులు, చవాకులు పేలుతున్నారని విమర్శించారు. 2019 నుంచి 2024 వరకూ ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఆర్థిక విధ్వంసంతో 2024 ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఏ స్థితికి దిగజారిందో అందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఇవ్వాలి అంటే అప్పు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి జగన్ జమానాలో ఉండేదని, కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్ది, ఒకపక్క అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ అమలు చేస్తోందన్నారు. ఉత్తి బటన్లు నొక్కి డబ్బా కొట్టుకోవడం జగన్ నైజం అన్నారు. ఎన్నికల ముందు విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ డబ్బులు నొక్కేసి తనవారికి కాంట్రాక్టు బిల్లులు రిలీజు చేసిన ఘనత జగన్ ది అన్నారు. జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ తాను ఇవ్వటమే కాకుండా ఇచ్చిన మాట ప్రకారం ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం జమ చేసిన ఘనత చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ దని అన్నారు. ఇక పాఠశాలలు తెరిచిన రోజే పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, బెల్టులు విద్యార్థులకు అందించిన ఘనత నారా లోకేశ్ కే దక్కుతుందన్నారు.

# 108 దోసకాయలతో విజయ గణపతికి అలంకరణ

**భీమవరం జూన్ 14 ప్రభాతవార్త :** సంకట హర చతుర్థి సందర్భంగా శనివారం భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ గణపతి స్వామివారికి 108 దోసకాయలతో అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన పంచకర్ల శ్రీనివాసరావు, నాగలక్ష్మి దంపతులు, వాళ్ళ కుమారులు రవికుమార్ లచే స్వామివారికి గరిక పూజ చేసి 108 దోసకాయలతో పూజ చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. ఆదిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



# ముత్యాలమ్మ అన్న సమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయకర్

**మొగల్తూరు జూన్ 14(ప్రభాతవార్త):** ముత్యాలపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు, జాతర మహోత్సవములు ముగింపు సందర్భంగా శనివారం ఉదయం 10 గంటలనుండి అమ్మవారి ఆలయం వద్ద భారీ ఆఖండ అన్న సమారాధన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని, భక్తులకు అన్న సమారాధన తన చేతులతో అందించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, డైరెక్టర్లు, స్థానికులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ముత్యాలమ్మ ఆలయం నందు

## భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు

**మొగల్తూరు జూన్ 14 (ప్రభాతవార్త)** ముత్యాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో వెలసి ఉన్న, శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం నందు, జాతర మహోత్సవములు ముగింపు సందర్భంగా, శనివారం ఉదయం 10 గంటలనుండి భారీ అఖండ అన్న సమారాధన నిర్వహించారు, భక్తులు పలు గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చి, అమ్మవారిని దర్శించుకుని నైవేద్యములు సమర్పించి , అన్న సమారాధన స్వీకరించారు, ఈ సందర్భంగా ఆలయ ఈవో మోకా అరుణ్ కుమార్, ఆలయ చైర్మన్ కడలి మాణిక్యాలరావు, డైరెక్టర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, ఆధ్వర్యంలో, ఏడు భోజనం కౌంటర్లు మరియు క్యూలైన్లు ఏర్పాటుచేసి, భక్తులకు ఎటువంటి అసౌకర్యములు కలవకుండా, దగ్గరుండి నిర్వహించారు

# సిపిఎం పెద్దిరాజుకు మాతృ వియోగం



**ప్రభాతవార్త నరసాపురం :** సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కవురు పెద్దిరాజుకు మాతృవియోగం కలిగింది. శుక్రవారం రాత్రి ఆయన తల్లి కవురు శ్రీలక్ష్మి (93) మృతి చెందారు. ఆమె భర్త గతంలోనే మరణించారు. చనిపోయే వరకూ ఆమె పని ఆమే చేసుకోవడం విశేషం. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు పెద్దిరాజు సీపీఎం పూర్తి కాలం కార్యకర్తగా పనిచేస్తున్నారు. ఈ రోజు ఉదయం మండలంలోని వేములదీవి వెస్ట్ గొంది మూల లో అంత్య క్రియలు నిర్వహిస్తారు.

# జంగారెడ్డిగూడెం టిడిపి ఆధ్వర్యంలో పాలాభిషేకాలు

**జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త:** జంగారెడ్డిగూడెం,పట్టణంలో తల్లి దండ్రుల ఆనందం ఉప్పొంగింది. జంగారెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చిత్రపటాలకు టిడిపి పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం హామీలో భాగంగా తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ. 13 వేల రూపాయలు చొప్పున పిల్లల తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టి బోయిన రామలింగేశ్వర రావు, సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు మాట్లాడుతూ కూటమి



ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెనుమర్తి రామకుమార్,రాజాన సత్యనారాయణ,అల్లూరి రామకృష్ణ, మహంకాళి రాంబాబు, చిట్రోజు తాతాజీ, కంపా రాజేంద్ర, గెడ సుబ్రహ్మణ్యం, తదితరుల పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలు పాలాభిషేకం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు



**మొగల్తూరు జూన్ 14(ప్రభాతవార్త)** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా, ఈనెల 12వ తేదీ న తల్లికి వందనం అమలు చేయడంతో, శనివారం ఉదయం మొగల్తూరు కోట వద్ద, విద్యార్థిని, విద్యార్థుల, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, కూటమి నాయకులతో కలిపి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కౌలు కార్డుతో ఎన్నో ప్రయోజనాలు - తహసిల్దార్ ఈశ్వర్

**చాట్రాయి,జూన్14, ప్రభాతవార్త :** కౌలు కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చాట్రాయి తహసిల్దార్ ఈశ్వర్ చెప్పారు. ప్రస్తుతం కౌలు రైతులకు కార్డులు ఇస్తున్నందున తాహసిల్దార్ మాట్లాడుతూ కౌలుకు తీసుకున్న ప్రతి రైతు కౌలు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. కౌలు కార్డు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా బ్యాంకు నుండి రుణాలు పొందచ్చని, ఈ క్రాపు చేయించుకోవచ్చని, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోతే నష్టపరిహారం కౌలు రైతుకు వస్తుందని చెప్పారు.అంతేకాకుండా పంటల బీమా సౌకర్యం కూడా కౌలు రైతుకు వర్తిస్తుందని ఆయన చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ కౌలు కార్డు పొందేందుకుగానుభూ యజమాని



అంగీకార పత్రంతో పాటు అతని ఆధార్ కార్డు, కౌలుదారుని ఆధార్ కార్డు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పట్టాదారు పాస్ పుస్తకం నకలు గ్రామ రెవెన్యూ కార్యదర్శి కి అప్పగించి కౌలు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## అందుబాటులోకి ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ పోర్ట్‌ఫోలియో మోటార్ సైకిల్

తాడేపల్లిగూడెం జూన్ 14, ప్రభాత వార్త : భారతదేశంలో అతిపెద్ద ప్యూర్-ప్లే ఈవీహొ కంపెనీ అయిన ఓలా ఎలక్ట్రిక్ పశ్చిమ గోదావరిలో ఓలా రోడ్‌స్టర్ ఎక్స్ పోర్ట్‌ఫోలియో మోటర్‌సైకిళ్ల డెలివరీలను ప్రారంభించినట్లు వెల్లడించింది. నగరంలోని ఓలా షో రూమ్ లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి హొ భవిష్ అగర్వాల్ మాట్లాడుతూ రోడ్‌స్టర్ ఎక్స్ రైడ్ ది ఫ్యూచర్ ప్రచారంలో భాగంగాహొమొదటి 5,000 మంది కస్టమర్లకు విలువైన ఆఫర్‌లను కూడా కంపెనీ ప్రకటించిందన్నారు. వీటిలోహొపొడిగించిన వారంటీ, మూవ్‌ఓఎస్ ప్లస్ ఎసెన్షియల్ కేర్ భాగంగా ఉంటాయన్నారు. పనితీరు మరియు భద్రతను పెంచే మిడ్ డ్రైవ్ మోటరుతోహొరోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్‌హొహొవస్తుందని, రోడ్‌స్టర్ సిరీస్ యొక్క పవర్‌ట్రెయిన్‌లో చైన్ డ్రైవ్ మరియు సమర్థవంతమైన టార్క్ బదిలీ కోసం ఇంటిగ్రేటెడ్ ఎంసీయు కూడా ఉన్నాయన్నారు. ఇది ఉన్నతమైన త్వరణం మరియు మెరుగైన శ్రేణిని అందిస్తుందని, రోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్‌లో మోటర్‌సైకిళ్లలో ఫ్లాట్ కేబుల్స్ కూడా ఉన్నాయన్నారు. ఇది పరిశ్రమలోనే మొట్టమొదటి ఆవిష్కరణ అని, ఈ కేబుల్స్ ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తాయని, బరువును తగ్గిస్తాయి మరియు థర్మల్ పనితీరును మెరుగుపరుస్తాయని, మొత్తం మన్నిక విశ్వసనీయతను మెరుగుపరుస్తాయన్నారు. రోడ్‌స్టర్ ఎక్స్ అనేది మోటర్‌సైక్లింగ్ విభాగంలోకి తమ ప్రవేశాన్ని గుర్తించే ఒక సాహసోపేతమైన ముందడుగు అన్నారు. భవిష్యత్ బైక్‌ను నడపాలనుకునే తరం కోసం రోడ్‌స్టర్ ఎక్స్ భారతదేశంలో రూపొందించబడిందని, ఇంజనీరింగ్ చేయబడిందని తెలిపారు.

## శ్రీ మందాలమ్మ అమ్మవారికి వెండి బహుకరణ

పెనుగొండ (పెనుమంట్ర), జూన్-14, ప్రభాతవార్త: పెనుగొండ మండలం వడలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారికి ఆలయ అభివృద్ధిలో భాగంగా అమ్మవారికి కాటకోటేశ్వరం గ్రామానికి చెందిన కారింకి నాగరాజు మంగతాయారు దంపతులు 100 గ్రాముల వెండి బిస్కట్ వెండి వస్తువుల తయారీ ప్రక్రియకు గాను ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నాగరాజు దంపతులను స్ఫూర్తిగా తీసుకుని భక్తులు ఆలయ అభివృద్ధికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అమ్మవారికి వెండి బహుకరించిన నాగరాజు మంగతాయారు దంపతులకు ఆలయ కమిటీ



సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వండి

వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు సంబంధించి తరతరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీలకు న్యాయం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో కుక్కునూరు ఫారెస్ట్ రేంజర్ ని కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారం దారయ్య,రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్,వేలేరుపాడు సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము, కుక్కునూరు సిపిఐ మండల కార్యదర్శి కొన్నే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి



కూరాకుల బాబురావు, మడివి కామయ్య,కురివెళ్ళ వెంకటేశ్వరరావు,బంధం నాగేశ్వరావు,సోడే ప్రసాద్, కరటం పాపారావు, సోడే నాగేష్,మారయ్య తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేయడం ప్రాణాలను కాపాడటమే ..



భీమవరం జూన్ 14 ప్రభాతవార్త : ఒక యూనిట్ రక్తం ముగ్గురు జీవితాలను కాపాడుతుందని, రక్తదానం అనేది ఒక స్వచ్ఛంద చర్య అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 64 సార్లుకుపైగా రక్తదానం చేసిన 5 గురు రక్తదాతలను ఎమ్మెల్యే అంజిబాబు సత్కరించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేయడం ప్రాణాలను కాపాడటమేనని, రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయనే అపోహలు వీడాలన్నారు. 18 ఏళ్ళ నుండి 55ఏళ్ల లోపు ఎవరైనా రక్తదానం చేయవచ్చునని, మన భీమవరంలో ఎందరో 60 సార్లు కు పైగా రక్తదానం చేయడం గొప్ప వవిశేషమని వారిని ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారని, రక్తదాతలు బోడపాటి పెదబాబు 64 సార్లు, కొప్పినిడి బాబీ 63 సార్లు, కెవిఎల్ నరసింహారావు 43 సార్లు, చల్లా రాము 25 సార్లు, చీడే చందు వాలంటరీ క్యాంప్ లు నిర్వహించారని అన్నారు. అనంతరం వారిని సత్కరించారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, విజయలక్ష్మి, యర్రంశెట్టి శివకృష్ణ, నల్లం చిట్టిబాబు తదితరుకు పాల్గొన్నారు.

## డ్రైనేజీకి మరమ్మతులు చేయండి




వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలం తాట్కూర్ గొమ్ము పంచాయితీలోని జగన్నాధపురం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా అస్తవ్యస్తంగా తయారయింది. డ్రైనేజీ అంతా చెత్తాచెదారంతో నిండిపోయి చుక్క నీరు వెళ్లడానికి వీలు లేకుండా బూడిపోవడం జరిగింది. డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడం వలన జగన్నాధపురం ప్రభుత్వ పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారిపై మోకాళ్ళ లోతు నీళ్లు ప్రతి ఏడు నిలిచిపోవడం జరుగుతోంది. ప్రధాన రహదారిపై నీళ్లు చేరడం వల్ల రద్దీ ప్రదేశం కావడంతో ప్రజలు, షాపుల యజమానులు, వాహనదారులు ఇబ్బందులు పడటంతోపాటు ప్రధాన రహదారిపై నీరు చేరి రహదారికి గుంటలు పడి రహదారి ధ్వంసం అవ్వడం ప్రతి ఏడు జరుగుతోంది. కూటమి ప్రభుత్వ చొరవతో ప్రధాన రహదారికి మరమ్మతులు చేపడుతున్నారు,కాబట్టి పంచాయితీ అధికారులు కూడా వర్షాకాలం రాకమునుపే డ్రైనేజీని బాగు చేసి డ్రైనేజీ తో పాటు రహదారిని కాపాడవలసిందిగా ప్రజలు కోరుచున్నారు.

## మెగా వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని అప్ ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం ఉన్నత పాఠశాలలో ఈ నెల 15వ తేదీ ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నామని సమితి అధ్యక్ష, కార్యదర్శులు రంగరాజు,నంబూరి రామచంద్ర రాజు,కోశాధికారి భాస్కరరాజు తెలిపారు. ఈ శిబిరంలో జనరల్ మెడిసిన్,పిల్లల వైద్యులు, చర్మ , ఊపిరితిత్తులు,ఎముకలు,చెవి,ముక్కు, గొంతు, స్త్రీ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని ఆరోగ్య వంతులు కావాలని వారు కోరారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల పుస్తకాల దోపిడీని అరికట్టాలి



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: స్థానిక జంగారెడ్డిగూడెం యుటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె లెనిన్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్నంలో ఉన్న ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులు దోపిడీ అధికంగా ఉ ఒదన్నారు. అది సరిపోక పుస్తకాల పేరుతో అధికంగా వసూలు చేస్తున్నారని, తల్లి దండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వంద రూపాయల దొరికే పుస్తకాన్ని 200,250 రూపాయలకు విక్రయిస్తున్నారు. మండల విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలతో, ఒప్పందాలు చేసుకున్నారా ఏమిటో అర్థం కావడం లేదు ఇన్ని అక్రమాలు జరుగుతున్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలకు సరైన సదుపాయాలు పర్మిషన్లు లేకపోయినా పట్టించుకోవడం, లేదు నిద్రపోతున్నారా అంటూ విమర్శించారు. ప్రైవేట్ విద్యా సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పి పవన్,సహాయ కార్యదర్శి బి మనోజ్, జిల్లా నాయకురాలు జి రమ్య,కే అమూల్య,పట్టణ నాయకులు పి సతీష్, పి సుందర్ పాల్, కే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని దూరం చేసే సాధనం యోగా

### టిడిపి నేత దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: యోగా నేటి ఆధునిక పరిస్థితుల్లో మనుషులు మానసిక ఒత్తిడికి లోనవుతున్న నేపథ్యంలో ఒత్తిడిని దూరం చేయడానికి యోగా ఒక దివ్య సాధనంగా ఉపయోగ పడుతుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. యోగాంధ్రలో భాగంగా శనివారం శ్రీనివాసపురం లోని హైస్కూల్ నందు నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగా ప్రాధాన్యత వారికి వివరించారు. సింధు నాగరికత కాలం నుంచి నేటి వరకు యోగ మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ మహారోగ్యాన్ని ఇస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాని జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యడ్లపల్లి రాధిక,ఎంపిటిసి జుజ్జవరపు తాతారావు, నాయకులు ఎలికే వర ప్రసాద్, ఎలికే తాతారావు,రాగాని శ్రీను, తడికల మోహన్, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మావుళ్లమ్మ కు బంగారం

భీమవరం జూన్ 13 ప్రభాతవార్త :శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి శుక్రవారం భీమవరం చెందిన రావూరి కృష్ణ శ్రీ నందిని 8 గ్రాములు బంగారం విరాళంగా అందచేసినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూజలు



నిర్వహించి శేషవస్త్రం,ప్రసాదాలు అందచేసారు. ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

## డా.బోస్‌కు 'మేజిక్ ఆచార్య' బిరుదు

భీమవరం జూన్ 13 ప్రభాతవార్త : 'ఆయుర్వేద జ్యోతి' మాస పత్రిక 9వ వార్షికోత్సవం సందర్భంగా పాలకొల్లు పట్టణంలో జరిగిన ఒక సభలో ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, రచయిత మేజిక్ స్టార్ డా. బోస్‌ను ఆ పత్రిక తరపున ఘనంగా సన్మానించారు. ఆయనకు 'మేజిక్ ఆచార్య' అనే బిరుదుతో కూడిన అవార్డునుకూడాఅందజేశారు.ఆసందర్భంలో బోస్ ను ప్రముఖ వైద్యుడు డాక్టర్ బాబ్జీ, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకర రావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వంగా నరసింహారావు, భీమవరం పట్టణానికి చెందిన చెరుకువాడ రంగసాయి, గుంటూరు రామరాజు, తదితరులు బోస్‌ను సత్కరించారు.



## రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ కు చిరకాల మిత్రుల సత్కారం

భీమవరం జూన్ 14 ప్రభాతవార్త : రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ ను శనివారం తన చిరకాల మిత్రులైన, భీమవరం బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, కేజీఆర్‌ఎల్ కళాశాల కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాసు, రాష్ట్ర కాపు నాయకులు ఆరేటి ప్రకాష్, రేవతి బిల్డర్స్ పుప్పాల శేషు, రాయలం గ్రామానికి చెందిన బాబ్జి లు సత్కరరిం చారు.



## శ్రీ ముత్యాలమ్మ ఆలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: స్థానిక శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ బాదంపూడి వెంకట సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని రైతు వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందాలని, సకాలంలో వర్షాలు బాగా కురిసి మంచి పంటలతో సమృద్ధిగా మెట్ట ప్రాంతం విరాజిల్లాలని కోరారు. శనివారం సప్తనదీ జలాలు, పంచామృతాలతో జలాభిషేకాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి పీఠం ప్రతినిధి ఈమని శశి కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే ముందు ప్రతి సంవత్సరం ఆనవాయితీగా అమ్మవారికి జలాభిషేకం నిర్వహిస్తున్నారని, అమ్మ అనుగ్రహంతో ఈ ప్రాంతం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా భక్తులందరూ విచ్చేసి అమ్మవారికి జరిగే విశేష అభిషేక



కార్యక్రమంలో విశేష సేవలందించారాని కొనియాడారు. అనంతరం భవిరి శెట్టి పద్మకుమారి ఆధ్వర్యం లో భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాల సుబ్రహ్మణ్యం రంగా జ్యోతి దంపతులు చిన్ని నాగేశ్వరరావు నాగమణి దేవి లక్ష్మి రాజు కిషోర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: గుర్వాయిగూడెం గ్రామంలో శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద ప్రతి శనివారం నిర్వహించు అభిషేక సేవ సందర్భముగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈరోజు శలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు, విద్యార్థులు స్వామివారి దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయము వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకొన్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానంనకు వివిధ సేవల,విరాళాల ద్వారా రూ.2,34,116 లు సమకూరింది. స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీస్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.



## చాట్రాయి మండలంలో ఆరు వేల మందికి తల్లికి వందనం

### -ఎంఈఓ బ్రహ్మాచారి

చాట్రాయి, జూన్ 14, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో 16 రెవెన్యూ గ్రామాలలో 5866 మందికి తల్లికి వందనం అర్హత పొందారని మండల విద్యాశాఖ అధికారి వి. బ్రహ్మాచారి చెప్పారు. మండలంలో సచివాలయాల వారిగా చనుబండ 1 పరిధిలో 290 మంది, చనుబండ 2 లో 355 మంది, నరసింహారావు పాలెం లో 379 మంది, చిన్నంపేటలో 401, కోటపాడు లో 365 మంది, చీపురుగూడెం లో 371 మంది, బూరుగు గూడెంలో 313 మంది, పోతనపల్లి లో 394 మంది, చాట్రాయి లో 442 మంది, చిత్తపూరు 1 లో 188 మంది, చిత్తూరు 2 లో 386 మంది, జనార్ధనవరంలో 239 మంది, తుమ్మ గూడెంలో 494 మంది, మర్లపాలెం లో 348 మంది, కొత్తగూడెంలో 382 మంది, పోలవరంలో 519 మంది మొత్తం



5866 మంది తల్లికి వందనం పైకం పొందేందుకు అర్హత సాధించారని ఆయన చెప్పారు. తల్లికి వందనం అర్హత ఉండి ఎవరికైనా పైకం పడకపోతే ఆయా సచివాలయాలలో సంప్రదించాలని లేని పక్షంలో తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

## టిడిపి శ్రేణులపై కఠిన చర్యలు తీసుకోవాలి

పెనుమంట్ర, జూన్-14 ప్రభాతవార్త :అప్రజా స్వామికంగా పత్రికా స్వేచ్ఛను హరిస్తూ సాక్షి మీడియా ఆస్తులపై దాడులు చేసిన టిడిపి శ్రేణులపై కఠిన చర్యలు తీసుకోవాలని పెనుమంట్ర జెడ్పి టిసి కర్రి గౌరి సుభాషిణి, వైకాపా మండల అధ్యక్షులు కే వెంకట నారాయణ రెడ్డి (వాసు) అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఈ మేరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు పై, చివరకు సాక్షి మీడియాపై కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం అన్యాయం అన్నారు. ఇలాంటి అప్రజస్వామిక చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలి అన్నారు.

## నిరంతర యోగాతో సంపూర్ణ ఆయుష్షు - సిఐ నాగరాజు

భీమవరం జూన్ 14 ప్రభాతవార్త :నిరంతర యోగాతో సంపూర్ణ ఆయుష్షు అని, యోగాతో శరీరక మానసిక ప్రశాంతాత లభిస్తుందని భీమవరం వన్ టౌన్ సిఐ నాగరాజు అన్నారు. కేజీఆర్‌ఎల్ కళాశాల యాజమాన్యం, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో శనివారం కళాశాల ఆవరణలో యోగేంద్ర కార్యక్రమంలో భాగంగా యోగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ నాగరాజు మాట్లాడుతూ స్పీడ్ యుగంలో మానవులు అనేక ఒత్తిడులకు గురికావడం తద్వారా అంతుపట్టని వ్యాధులు రావడం వంటి ఇబ్బందులు వస్తూ ఉంటాయని, దీనికి పరిష్కారం యోగ చేయడం తప్ప మరొకటి లేదన్నారు. కళాశాల సంయుక్త కార్యదర్శి అరేటి ప్రకాష్, కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్కరోజు కాకుండా అనునిత్యం నిరంతరం రోజులో ఒక గంట యోగాకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని అన్నారు. నిర్వహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పట్టణంలో పల్లెల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెలరోజులుగా యోగ నిర్వహించడం ఒక మంచి ఆరోగ్యం శుభ పరిణామమని అన్నారు. అనంతరం యోగాసనాలు చేశారు. కార్యక్రమంలో కలిగోట్ల గోపాలశర్మ, ప్రముఖ గైనకాలజిస్ట్ డా విజయ, కళాశాల ప్రిన్సిపాల్ డా ఐ శ్రీరామ చంద్రమూర్తి, జూనియర్



కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం గంగాధరరావు, పిజి డైరెక్టర్ తోట శ్రీరామ్మూర్తి, కవల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రగడను పరామర్శించిన టిడిపి నాయకులు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ 17వ వార్డు అధ్యక్షులు అన్నా ప్రగడ వీర రాఘవరావు అనారోగ్య కారణాలతో హార్ట్ ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పట్టణ టిడిపి అధ్యక్షులు కొండేటి కిషోర్,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్ర రాజు,బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు, గెడ సుబ్రహ్మణ్యం,షేక్ రఫీ,బ్రహ్మం, సయ్యద్ ఇస్మాయిల్,చలసాని చైతన్య,తదితరులు పరామర్శించి, రాఘవరావు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకన్నారు.



## రాష్ట్రం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ను పరామర్శించిన మాజీ మంత్రి పీతల సుజాత

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: ఇటీవల మృతి చెందిన మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం కుమారుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులైన పల్లా శ్రీనివాస్ యాదవ్ ను విశాఖపట్నంలోని వారి స్వగ్రామంలో శనివారం మాజీ రాష్ట్ర మంత్రి పీతల సుజాత పరామర్శించారు. సింహాచలం మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సింహాచలం తెలుగుదేశం పార్టీకి,విశాఖపట్నం అభివృద్ధిని మననం చేసుకున్నారు.వీరితో పాటు ఉమ్మడి ఏలూరు జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ షేక్ ముస్తఫా,తెలుగు యువత నాయకులు చలసాని చైతన్య, తదితరులు పాల్గొన్నారు.



## రక్తదానం ను అలవాటుగా మార్చుకోవాలి

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: రక్తదానం ఎన్నో జన్మలపుణ్యమని కాబట్టి ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం ఒక అలవాటుగా మార్చుకొని రక్తదానం చేసి వేరొకరి ప్రాణాలు కాపాడాలని జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల అన్నారు.ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా జంగారెడ్డిగూడెం మొగుళ్ళపు నరసయ్య ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నందు శనివారం రక్తదాన అవగాహన ర్యాలీ మరియు స్వచ్ఛంద సేవా సంస్థల వారికి రక్త దాతలకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి హెచ్ఆర్డిఎస్ కమిటీ సభ్యులు కంచర్ల గణేష్, నాయుడు శ్రీనివాసరావు,డి.వెంకట లక్ష్మీ (రాజి),కోటగిరి ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## చాట్రాయి మండలంలో తెదేపాలో ముదురుతున్న వర్గ పోరు

### - పట్టించుకోని మంత్రి - బాహబాహీ కి దిగుతున్న తెలుగు తమ్ముళ్లు

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో తెలుగుదేశం పార్టీలో వర్గ పోరు రోజురోజుకీ ముదిరిపోతోంది. చివరకు ఒకరిపై ఒకరు బాహబాహీ కి దిగేందుకు కూడా వెనుకాడను పరిస్థితి ఏర్పడుతోంది. మండలంలో ఏ గ్రామం చూసినా తెలుగు తమ్ముళ్ల ఆధిపత్య పోరు కొనసాగిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పార్థసారథి చాట్రాయి మండలం జనార్ధనవరం గ్రామానికి శంకుస్థాపన నిమిత్తం రాగా ఫ్లెక్సీ వివాదంలో తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు బాహా బాహీ కి దిగాయి. ఆ గ్రామంలో జామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాదాసు పుల్లయ్య వర్గానికి మాజీ సర్పంచ్ పలగాని దుర్గారావు వర్గానికి పచ్చగడ్డి వేస్తే భగ్గు మంటోంది. పలగాని దుర్గారావు మంత్రికి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీ కట్టగా మాదాసు పుల్లయ్య మరియు అతని వర్గం వర్గం ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగారు. ఒక దశలో ఇరువర్గాలు కొట్టుకునేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపు చేశారు. నీ దమ్మేంటో నా దమ్ముంటే చూసుకుందాం అంటూ తెలుగు తమ్ముళ్లు చిందులు తొక్కారు. అప్పటికి మంత్రి రాకపోవడంతో కాసేపు అరుచుకొని మంత్రి రావడంతో సద్దుమణిగి మంత్రితో కలిసి కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఏది ఏమైనా గ్రామంలో గ్రూపు తగాదాలు అధికం కావడంతో తెలుగుదేశం కార్యకర్తల్లో కూడా నిరుత్సాహం మొదలైంది. స్థానిక ఎన్నికలు దగ్గర పడుతుండగా గ్రూపు తగాదాలు ఏమి మేరకు నష్టం కలిగిస్తాయో అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. ఇరువు వర్గాలను మంత్రి సమన్వయం చేయకపోతే ఆ గ్రామంలో పార్టీకి బాగా నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. అదేవిధంగా ఇటీవల పోలవరంలో కూడా గ్రూపు తగాదాలు తారాస్థాయికి వెళ్ళగా మంత్రి పార్థసారథి జోక్యం చేసుకునే ఇరువర్గాలను మందిలించినప్పటికీ పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు రాలేదని చెప్పాలి. ఇప్పటికీ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ గ్రామంలో వర్గ పోరు కొనసాగిస్తున్నారు. నరసింహారావు పాలెం, చనుబండ, కృష్ణారావు పాలెం, పర్వతాపురం, చీపురుగూడెం, చాట్రాయి, కొత్తగూడెం, తుమ్మగూడెం, చిత్తపూరు తదితర గ్రామాల్లో కూడా వర్గ పోరు




కొనసాగుతూనే ఉంది. మంత్రి పార్థసారథి చాట్రాయి మండలం పై దృష్టి సారించి వర్గ పోరుకు అడ్డుకట్ట వేయకుంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో తీవ్ర నష్టం కలిగే అవకాశాలు ఉన్నట్లు కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో పెత్తనం కోసం కొట్లాటలకు దిగుతుండటంతో పార్టీకి ఏమైనా నష్టం జరుగుతుందో స్పష్టం అవుతోంది. ఇప్పటికైనా మంత్రి దృష్టి సారించి వర్గ పోరుకు పులిస్టాప్ పెట్టాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# పేదవారి సంక్షేమమే టిడిపి అజెండా

## చదువుకునే పిల్లలందరికీ 'తల్లికి వందనం' :మంత్రి కొలుసు పార్థసారథి

**ఏలూరు ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని , కుటుంబంలో చదువుకునే ప్రతీ ఒక్కరికి ఖితల్లికి వందనంఖి పథకం వర్తింపజేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం "తల్లికి వందనం పథకం" లబ్ధిదారులతో కలిసి మీడియాతో మాట్లాడారు.. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం ఇచ్చిందని ఈరోజు రాష్ట్రంలో తల్లులందరు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎందరు పిల్లలు ఉన్న అమ్మబడి పథకం ద్వారా కుటుంబంలో ఒకరికి మాత్రమే మాత్రమే అమ్మ ఒడి పథకం వర్తింపజేశారని అన్నారు. ఇప్పటికీ వైసీపీ నాయకులు తమ పథకాన్ని కాపీ కొట్టారు అంటున్నారని పథకాలకు రూపుకర్త అన్న డాక్టర్ నందమూరి తారక రామారావు ని ఆ పథకాలే రూపురేఖలు మార్చుకొని ఈ రకంగా తయారయ్యాయని ఇప్పటికైనా విమర్శలు మానుకుంటే మంచిదని సూచించారు. వైసిపి ప్రభుత్వంలో 42 లక్షల మందికి మాత్రమే అమ్మబడి పథకం వర్తింపజేశారని ఇప్పుడు తల్లికి వందనం పథకం ద్వారా దాదాపు 65 లక్షల మందికి ఈ పథకం ద్వారా న్యాయం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులుతో విద్యార్థులతో మంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. నూజివీడు నియోజకవర్గంలో ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు,ఒక్కొక్క ఇంట్లో ముగ్గురు చొప్పున తల్లికి వందనం తమ ఖాతాల్లో జమ అయిన కుటుంబాలు చాలా ఉన్నాయని చిన్నారుల తల్లిదండ్రులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. ఆగస్టు 15 తేదీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు చేస్తున్నామన్నారు, ఇప్పటికే ఉచిత గ్యాస్ పంపిణీ చేశామని మంత్రి తెలిపారు, త్వరలో అన్నదాతా సుఖీభవ కార్యక్రమం కింద రైతులకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని మంత్రి పేర్కొన్నారు. సూపర్6 లో ఇచ్చిన హామీలన్నీ ప్రజల ఆకాంక్షల మేరకు హామీలన్నీ నెరవేర్చి వారి సంతోషానికి అభివృద్ధికి బాటలు వేస్తున్న ప్రభుత్వం మాది అని మంత్రి అన్నారు.



## పెంచలకోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణం

### దర్శనానికి పోటెత్తిన భక్తులు

**రాపూరు (నెల్లూరు), జూన్ 14, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారి దర్శనానికి పెద్ద ఎత్తున భక్తులు పోటేత్తిపోయారు. బ్రహ్మోత్సవాల అనంతరం వచ్చిన 5వ శనివారం కావడంతో స్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకోంది. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉద యం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి నిర్వహించారు.

## రాష్ట్ర జనాభా గణన విభాగం డైరెక్టర్‌గా జె.నివాస్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి** ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖలో అదనపు కార్యదర్శి హోదాలో పనిచేస్తున్న 2010 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జె.నివాస్ ఏపీకి సంబంధజంచిన జనాభా గణన విభాగం/సిటిజెన్ రిజిస్ట్రేషన్ విభాగం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన 2025 డిసెంబరు 31 వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకు ఆ పోస్టులో కొనసాగ నున్నారు. రిజిస్ట్రేషన్‌లు స్టాంపుల విభాగం ఐజీగా పనిచేస్తున్న 2011 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఎం.హరినారాయణన్ కేంద్ర ప్రభుత్వ మంచినీరు,పారిశుద్ధ విభాగం డైరెక్టర్‌గా నియమితులయ్యారు.

వైద్య,ఆరోగ్య శ్రాఖ కమీషనర్ జి.వీరపాండ్యన్‌కు రిజిస్ట్రేషన్‌లు,స్టాంపుల శాఖ ఐజీగా పూర్తి అదనపు భాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## వైకాంగ్రెస్ హయాంలో శ్రీనిధి మళ్లింపుపై విచారణ: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా ప్రభుత్వంలో స్త్రీ నిధి నిధుల మళ్లింపుపై విచారణ చేసి, భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయి కార్యాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు గుర్తించి, ఇందుకు బాధ్యులైన అధికారులపై జిల్లా/మండల స్థాయిల్లో కేసులు నమోదు చేయించాలని స్పష్టం చేశారు. విజయవాడ లోని కార్యాలయంలో స్త్రీ నిధి మొదటి త్రైమాసిక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2025-26 ఏడాదికి గాను స్త్రీ నిధి ద్వారా రూ.5,700 కోట్ల రుణం మంజూరు లక్ష్యంగా పెట్టుకున్నాం. అర్హులైన మహిళలకు రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు వారి అవసరాలకు అనుగుణంగా తక్కువ వడ్డీకి రుణాలు అందించాలి. డిజిటల్ ఫైనాన్స్ దిశగా మహిళలను ముందుకు నడిపించాలి. డిజిటల్ రికవరీ యాప్‌పై అవగాహన కల్పించాలి. సీఐఎఫ్ రుణాలను ఇకపై స్త్రీ నిధి ద్వారానే అందించాలి.వాటి రికవరీ కూడ పర్యవేక్షించాలి' అని వెల్లడించారు. సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ మాట్లాడుతూ సభ్యులు రుణాల కోసం ధరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో మంజూరు చేయాలని పేర్కొన్నారు.

## నీట్-2025 ఫలితాల్లో ఆలిండియాలో శ్రీచైతన్య అగ్రస్థానం




### ఆలిండియా ఫస్ట్ ర్యాంకు శ్రీచైతన్య క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్ విద్యార్థిదే

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** శనివారం విడుదలైన నీట్-2025 ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి శ్రీచైతన్య తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. టాప్ ర్యాంకుల్లోనూ, టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసు కెళ్లింది. ఆలిండియా 1వ ర్యాంక్ కవిష్ (జనరల్-ఇడబ్ల్యుఎస్) 5వ ర్యాంక్ దివ్య(ఎస్సీ) 6వ ర్యాంక్ మహమ్మద్ సమీర్(ఒబిసి), 8వ ర్యాంక్ బి.ధీరజ్ కుమార్(ఎస్టీ), 10వ ర్యాంక్ మంగరి వరుణ్ (ఒబి సి-ఎన్‌సిఎల్) ఆలిండియా టాప్-10లోపు 5 ర్యాంకులు శ్రీచైతన్య క్లాస్ రూమ్ ప్రోగ్రామ్ విద్యా ర్థులే. నీట్‌లో ఎప్పటికీ శ్రీచైతన్యదే అగ్రస్థానం అని మరోసారి నిరూపిం చింది.

ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రో షెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్, దేశంలోనే టాప్ ఫ్యాకల్టీ కారణంగానే ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. నీట్-2025 ప్రశ్నపత్రం కష్టంగా ఉన్నా కూడా సీటు సాధించే విద్యార్థుల సంఖ్య గత యేడాది కంటే 15 శాతం పెరగడం అనేది మా కోచింగ్ సామర్థ్యానికి నిదర్శనంగా భావిస్తున్నాం. తెలుగు రాష్ట్రాల నుండి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 100లోపు అత్యధిక ర్యాంకులు శ్రీచైతన్య విద్యార్థులే సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫినిటీ లెర్న్ టెక్నాలజీ సహాయంతో అందించిన అత్యుత్తమ శిక్షణ వల్ల మా లాంగ్‌టర్మ్ విద్యార్థులు కూడా అత్యధిక సంఖ్యలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. నీట్-2026కి సరికొత్త ఎఐ టెక్నాలజీతో నీట్ వైద్య లాంగ్‌టర్మ్ శిక్షణ ఇస్తు న్నట్లు, అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటు న్నారని వివరించారు. ఇటీవల విడుదలైన ఐఐటీ అడ్వాన్స్‌డ్‌లోనూ శ్రీచైతన్య విద్యార్థులు సత్తా చాటుకుంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని ఆమె అభినందించారు.

## నీట్-2025 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర!




### తెలుగు రాష్ట్రాల్లో 1 ర్యాంక్(ఓపెన్ కేటగిరీ)నారాయణ క్లాస్‌రూమ్ విద్యార్థిదే!

### ఆల్ కేటగిరిలో టాప్ 10లోపు 8 ర్యాంకులు నారాయణవే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్13:** వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2025 ఆలిండియా ఆల్ కేటగిరీలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో మృణాల్ కిషోర్ ఝా(హెచ్‌టి నెం. 2313103182) 4వ ర్యాంక్,కేశవ్ మిట్టల్(హెచ్‌టినెం. 250410409767) 7వ ర్యాంక్, సౌమ్యశర్మ (హెచ్‌టి నెం. 250410231562) 14వ ర్యాంక్, కె.జీవన్ సాయికుమార్(హెచ్‌టినెం.250410773906) 18వ ర్యాంక్,రూపయన్ పాల్ (హెచ్‌టినెం. 2504100 13768) 20వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకు న్నారు.

వీటితోపాటు 35,47,49,59, 66,70, 71,73,75,77,80,87,93,94,95 వంటి 100 లోపు22 ర్యాంకులు, 1000లోపు 85 ర్యాంకులు నారాయణ విద్యార్థులు కైవసం చేసుకున్నారు. అలాగే ఆలిండియా అన్ని కేటగిరీల్లో 1,2,3,3,4,4,7,10 వంటి 10 లోపు 8 ర్యాంకులు,100 లోపు 65 ర్యాంకులు,1000 లోపు 216 ర్యాంకులు సాధింపజేసే సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్స్ డా.సి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా.పి.సింధూర నారాయణ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఓపెన్ కేటగిరీల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించటం తెలుగు వారికి ఎంతో గర్వకారణమన్నారు.

విశిష్టమైన ప్రణాళికలతో రూపొందించిన స్టార్ సీఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్ కెమిస్ట్రీలలో సిబీఎస్ఈ వారు తాయరు చేసే ప్రశ్నా పత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు.

శరణినారాయణ మాట్లాడుతూ జాతీయ స్థాయి నీట్‌లో నారాయణ జైత్రయాత్ర నిర్విరామంగా కొనసాగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. గత 46 సంవత్సరాలుగా పోటీ పరీక్షలన్నింటా విజయ ప్రస్థానాన్ని నారాయణ విద్యాసంస్థదే అని గుర్తు చేశారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపకులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పునీత్ కొత్తప అభినందనలు తెలియజేశారు.

## శ్రీసిటీకి రెడ్‌క్రాస్ పురస్కారం

**సత్యవేడు, జూన్ 14 ప్రభాతవార్త:** శ్రీసిటీ నిర్వహించిన రక్తదాన శిబిరం రాష్ట్రంలో అత్యుత్తమ రక్తదాన శిబిరాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ మేరకు 2025 ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఇండియన్‌రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖచే ఉత్తమ పురస్కారం అందుకుంది. గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ఈ అవార్డును ప్రదానం చేశారు. శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఇసుజు మోటార్స్ ఇండియా, యాక్సెలెంట్, ఫార్మాసైన్స్ ప్రతినిధులు అవార్డును స్వీకరించారు.పై కార్యక్రమంలో పలువురికి పురస్కారాలు పంపిణీ చేయగా 2023-24 సంవత్సరానికి ఒకే శిబిరంలో సేకరించిన అత్యధిక రక్త యూనిట్ల విభాగంలో శ్రీసిటీ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇది సామాజిక బాధ్యత, ప్రజారోగ్యం పట్లశ్రీసిటీ నిరంతర నిబద్ధతను ప్రతిభింబిస్తుంది. రెడ్‌క్రాస్ అవార్డు పట్ల సంతోషం వ్యక్తం చేసిన శ్రీసిటీ డైరెక్టర్(సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి,ఈ గుర్తింపు పారిశ్రామిక అభివృద్ధి సామాజిక నిబద్ధతతో కలసి నడవాలనే తమ నమ్మకాన్ని పునరుద్ఘాటిస్తుందన్నారు. ప్రాణాలను కాపాడే లక్ష్యంతో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో చేతులు కలిపిన తమ ఉద్యోగులు, పరిశ్రమల కార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్ప సభలు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**విజయవాడ, జూన్ 14:** వికసిత్ భారత్ సంకల్ప సభలు రాష్ట్ర వ్యా ప్తం గా ఉన్న అన్ని మండలాల్లో నిర్వహించ నున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి ప్రకటించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11సం.పరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం క్షేత్ర స్థాయిలో వివరించేందుకు ఈ సభలు ఉద్దేశంగా పురంధేశ్వరి వెల్లడించారు. ఈమేరకు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో ఆడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి మాట్లాడుతూ మండలాల్లో సభలకు జిల్లా స్థాయి లో ముందు గా కార్యాచరణ యోజన చేయాలని పార్టీ శ్రేణులు కు వివరించారు. నరేంద్ర మోడీ పరిపాలనలో నే అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరువ అయ్యాయని చెప్పారు. బిజెపి ప్రజా ప్రతినిధులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలు ఈసభల్లో ముఖ్య వక్తలు గా హాజరు అవుతారన్నారు.ఆడియో కాన్ఫరెన్స్ లో బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ పలు సూచనలు చేశారు.బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గారపాటి సీతారామంజనేయ చౌదరి (తపన. ఫౌండేషన్), సన్నపురెడ్డి దయాకర్ రెడ్డిలు కార్యక్రమం యోజన వివరించారు.

## టీంవర్క్‌తో భక్తులకు సేవలందించాలి: అధికారులతో ఇఒ



దాతలందించిన హారం

**ఇంద్రకీలాద్రి, జూన్ 14, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారిని దర్శించుకోడానికి వచ్చే భక్తుల సౌకర్యాలను టీం వర్క్‌తో పనిచేసి భక్తుల సంతృప్తే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ అందుకోసం క్షేత్రస్థాయిలో నిరంతరం పరిస్థితులను గమనిస్తుండాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ వికె శీనా నాయక్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం బదిలీపై వచ్చి దుర్గమ్మవారి ఆలయంలో విధుల్లో చేరిన సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ప్రభుత్వ ఆదేశానుసారం అందరం కలిసికట్టుగా పనిచేస్తూ భక్తులకు సౌకర్యాలందించాలన్నారు. పనిచేయని వారిని ఉపేక్షించబోనని హెచ్చరించారు. ప్రతివారం దేవాలయాల ర్యాంకింగ్‌ను ప్రభుత్వం పరిశీలిస్తుందని, సిబ్బంది పనితీరు పైనే దుర్గమ్మవారి ఆలయ ర్యాంకింగ్ ఆధార పడి వుంటుందని స్పష్టం చేశారు. ఎఇఒలు, సూపరింటెండెంట్లు, గుమాస్తాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉపయోగంలో లేని / పనికిరాని వస్తువులను వెంటనే అక్కడినుండి తొలగించి దేవస్థానం పరిశుభ్రంగా వుంచాలన్నారు. శానిటేషన్, సెక్యూరిటీ తదితర వ్యవస్థలన్నింటిని నిరంతరం పరిశీలిస్తు భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులనుండి ప్రభుత్వానికి పంపాల్సిన బాధ్యత మనపై వుందన్నారు. ఆ ఫీడ్‌బ్యాక్‌లో దుర్గమ్మ ఆలయం ఎల్లప్పుడు మంచి స్థానం సాధించాలని సూచించారు. వృద్దుల, వికలాంగుల వాహనాలు సరిగా సేవలందించాలని, పబ్లిక్‌ట్రాన్స్‌పోర్టు సిబ్బందిలో ఖచ్చితమైన మార్పు రావాలన్నారు. దేవస్థానం లాండ్స్ కౌలు, లీజులు స్టేటస్ లను సక్రమంగా సమర్పించాలన్నారు. దేవస్థానం స్థలాలు కొన్ని ఇటీవల ఆక్రమణలకు గురయ్యాయని వచ్చిన వార్తలు, వాటిపై పంపిన నివేదికలు పరిశీలించాలని, కోర్టుకేసులు పరిశీలించి న్యాయపరమైన పరిష్కారాలకోసం చర్యలు తీసుకోవాలన్నారు. దుర్గాఘాట్లో షాపుల వారికి ఇచ్చిన లైసెన్సు లు పరిశీలించి అద్దెబకాయిలపై నివేదిక ఇవ్వాలన్నారు.

## డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం: మంత్రి నారాయణ

**రామచంద్రాపురం, జూన్ 14 ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. శనివారం సి.రామాపురంలోని డంపింగ్ యార్డును ఆయన నగరపాలక సంస్థ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలను ఒకటి తరువాత మరొకటి అమలు చేయనున న్నట్లు తెలిపారు. మునిసిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను, సౌకర్యాలను పారదర్శక ంగా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం వదలివెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసిని, ఆర్థిక అవకతవకలతో రూ.10 లక్షల కోట్ల అప్పులను వారసత్వంగా వదలి వెళ్ళినట్లు తెలిపారు. విజన్ కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లీన్ అండ్ గ్రీన్ చేపట్టి లెగసిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించే ఏషియన్, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రామ్ ద్వారా రూ.5,350 కోట్ల కార్యక్రమం గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా ఆగిపోయిందన్నారు. ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరశింహా యాదవ్, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ అమరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ నేరం నిరూపించగలరా, లేకపోతే క్షమాపణ చెబుతారా?: మంత్రి సవిత



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు.తల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గురు పిల్లలున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022 - 23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు.

## పట్టణ స్థానిక సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జిఐఎస్ ఆధారిత బృహత్తర ప్రణాళికలు

### -అమృత్ పథకం ద్వారా నిధులు - కీలకం కానున్నమాస్టర్ ప్లాన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** భౌగోళిక సమాచార వ్యవస్థ(జీఐఎస్) ఆధారిత బృహత్తర ప్రణాలికలు(మాస్టర్ ప్లాన్లు) పట్టణ స్థానిక సంస్థల్లోరాబోతున్నాయి. నగరాలు, పట్టణాల్లో ప్రజల భవిష్యత్తు అవసరాలు,అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఆధునిక సాంకేతికతకు అనుసంధానించి వీటిని రూపొందిస్తున్నారు. దశాబ్దాల క్రకితం నాటి ఆటో క్యాడ్ మాస్టర్ ప్లాన్ల స్థానంలో జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్లు ప్రవేశపెట్టి అమలు చేయనున్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం అమృతల్ పథకంలో 65 నగరాలు,పట్టణాలకు రూ.96 కోట్లు కేటాయించింది. తొలి విడతగా 26 పట్టణ స్థానిక సంస్థలకు జీఐఎస్ ఆధారిత మాస్టర్ ప్లాన్లు సిద్ధమ య్యాయి. మిగిలిన చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. సీఆర్‌డీఏ మినహా మిగిలిన 20 పట్టణాభివృద్ధి సంస్థలకు (యుడీఏ)కూడడా జీఐఎస్ ఆధారిత బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందుకయ్యే ఖర్చును పట్టణాభివృధఙ్ఞ సంస్థలు తమ సొంత నిధుల నుండి భరించనున్నాయి. విశాఖపట్నం,తిరపతి,కడప,అనంతపురం,క ర్నూలు పట్టణాభివృద్ధి సంస్థలకు సంబంధించి మాస్టర్ ప్లాన్లు సిద్ధమయ్యాయి. మిగిలిన చోట్ల పనులు వివిధ దశల్లో ఉన్నాయి. డ్రోన్ల ద్వారా ఆయా ప్రాంతాల్లో చిత్రాలు తీసి ఆధునిక సాంకేతికతను అనుసంధానించడం వంటి ప్రక్రియ చేపడుతున్నారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను తయారుచేసి ప్రజల నుండి అభ్యంతరాలు స్వీకరించాక తుది ప్లాన్‌ను ఆమోదిస్తున్నారు. నగరాలు, పట్టణాల్లో కొత్త నిర్మాణాలకు అనుమతులు మొదలుకొని వివిధ అభివృద్ధి పనుల నిర్వహణ వరకు మాస్టర్ ప్లానే ముఖ్యమైన ఆధారం. రాష్ట్రం లోని 123 పుర,నగరపాలక సంస్థల్లో నగర పంచాయితీల్లో అనేక ఏళ్ళ క్రితం నాటి ఆటో క్యాడ్ మాస్టర్ ప్లాన్లపైనే ఇప్పటికీ ఆధారపడుతున్నారు. దీవల్ల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి కావడంతో అనుమతుల్లో జాప్యమవుతోంది.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియామకం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కొత్త ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ. ఎనిమిది మంది వైద్యానికి పనులతో కమిటీ ఏర్పాటు. సభ్యులుగా జి సుబ్బారావు, విష్ణు మహేష్ బాబు, సిహెచ్ సుధాకర్, వరుణ్ రెడ్డి వై సాయి కిషోర్ ఎస్ సురేష్ బాబు ఎం జె చంద్ర నాయుడు కే మాధవి. మరో ఐదుగురు ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా నియమించారు.

## హాథీరాంజీబావాజీ మఠంలో తెలుగుబంజరాలకు అవకాశం కల్పించండి

### - టిటిడికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడితో అనుబంధం ఉన్న హాథీరాంజీబావాజీ మఠంలో తిరుమలలో పూజలు, నిర్వహణ బాధ్యతలను తెలుగురాష్ట్రాల్లోని బంజారాలకు అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత కోరారు. ఈ మేరకు ఆమె టిటిడి ఛైర్మన్ నాయుడుకు, ఇఒ శ్యామలరావుకు లేఖరాశారనేది సమాచారం. తిరుమలకొండపై ఉన్న హాతీరాంజీమఠంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణాకు చెందిన బంజారా పీఠాధిపతులు మాత్రమే పూజలుచేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఇతరరాస్ట్రాల బంజారావాళ్ళకు అవకాశం ఇచ్చారని,దీన్ని మార్పుచేస్తే బావుంటుందని ఆమె కోరారు. ఆమె ఫోన్‌లో కూడా ఛైర్మన్‌తో సమాచారం అందించి కోరారు. దీనిపై త్వరలోనే బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు బిఆర్ఎస్ వర్గాలు తెలిపాయి.

## అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషకాహారం - బాలామృతంలోను కొన్ని మార్పులు

**విజయవాడ జూన్14, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషక ఆహారం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ దిశలో ఇప్పటికే చర్యలు చేపట్టింది. పోషకాహారాన్ని రుచి కరమైనది అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం.ఆహారంలో ఎక్కువ పోష కాలుంటే చిన్నారులు ఆరోగ్యంగా ఎదుగుతారనే ప్రభుత్వం అభిప్రాయం, అందుకే డైటిషియన్స్, న్యూట్రిషన్‌తో చర్చించి కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే 3-6 వయసున్న పిల్లలకు మధ్యాహ్న భోజనం మెనూలో మార్పులు చేయనుంది. వారంలో ఉడికించిన శనగలు అందించనుంది. అన్ని కూరలు, పప్పులో మునగ పొడిని వినియోగించ నుంది. బాలామృతంలోనూ చక్కెర స్థాయిని తగ్గించి మార్పులు చేసింది. బాలామృతంలో పోషకాలు పెంచేందుకు చేయాల్సిన మార్పులపై యుని సెఫ్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్ సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ టాటా ట్రస్ట్ మంగళగిరి ఎయిమ్స్ ప్రతినిధుల బృందంతో కమిటీని వేసి మహిళా శిశు సంక్షేమ శాఖ సంక్షేమ శాఖ అధికారులు పలు దఫాలు చర్చించారు.

# దాడులు కొనసాగితే.. టెహ్రాన్ శిథిలం

## ఇజ్రాయెల్ రక్షణమంత్రి హెచ్చరిక

**టెల్‌అవీవ్, జూన్ 14:** ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్ అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై ప్రతిదాడులు చేస్తోంది. తొలుత భారీసంఖ్యలో డ్రోన్లను టెల్ అవీవ్‌పైకి పంపిన టెహ్రాన్ ఆ తర్వాత వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఆగ్రహానికి గురైన ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ ఇరాన్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఇరాన్ తమ దేశంపై క్షిపణులను ప్రయోగించడం కొనసాగిస్తే టెహ్రాన్ తగలబడిపోతుందని హెచ్చరించారు. పౌర నివాసాలపై దాడులు చేసి వారికి హాని తలపెట్టాలని చూస్తే ఆ దేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఖమేనీ తన చర్యలతో తన దేశంలోని ప్రజలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని అన్నారు.

**టెహ్రాన్‌పై దాడులకు వైమానిక దళం సిద్ధంగా : ఐడీఎఫ్:** ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై తిరిగి దాడులు చేయడానికి తమ దేశ వైమానిక దళం సిద్ధంగా ఉందని ఐడీఎఫ్ తెలిపింది. ఈ మేరకు తాజా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. ఇందుకోసం ఐడీఎఫ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయాల్ జమీర్, ఇజ్రాయెల్ వైమానిక దళ చీఫ్ మేజర్ జనరల్ టోమర్ బార్ పరిస్థితులను అంచనా వేస్తున్నట్లు సమాచారం. కాగా టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ చేస్తున్న దాడుల్లో



ముగ్గురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు.

**అమెరికా, ఫ్రాన్స్, యుకె స్థావరాలపై దాడులు చేస్తాం : ఇరాన్:** తాము ఇజ్రాయెల్‌పై చేస్తున్న దాడులను అడ్డుకుంటే అమెరికా, యుకె, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇజ్రాయెల్‌కు సహకరిస్తే పశ్చిమాసియాలోని ఆయా దేశాల స్థావరాలను, నౌకలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. తమపై దాడులకు పాల్పడుతున్న టెల్‌అవీవ్‌కు వాషింగ్టన్ మద్దతునిస్తుందని ఇప్పటికే ఇరాన్ అధికారులు ఆరోపించిన విషయం తెలిసిందే. కాగా అవన్నీ తప్పుడు ప్రచారాలని అగ్రరాజ్యం కొట్టిపడేసింది.

ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ గురువారం అర్ధరాత్రి భీకరమైన దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలు కీలక మిలిటరీ అధికారులు, అణుశాస్త్రవేత్తలు మృతి చెందారు. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా భారీ దాడులకు దిగింది. శుక్రవారం అర్ధరాత్రి టెల్‌అవీవ్, జెరూసలేం లక్ష్యంగా ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. ఆయా ప్రాంతాల్లో డజన్ల కొద్దీ క్షిపణి దాడులు చేసింది. శనివారం ఇరుదేశాలు మళ్లీ ఒకదానిపై ఒకటి దాడులకు దిగాయి.

**ఆయతుల్లా ఖమేనీ నివాస సమీపంలో వైమానిక దాడులు:** ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య నెలకొన్న భీకర యుద్ధంలో పశ్చిమాసియా భగ్గుమంది. మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా శుక్రవారం రాత్రి ఇరు దేశాలు పరస్పర దాడులకు దిగాయి. ఈ క్రమంలో




ఓ అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీఖమేనీ నివాస సమీపంలోనూ వైమానిక దాడులు జరిగినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. టెహ్రాన్‌లోని పెనిరియాలో ఆ వైమానిక దాడులు జరిగాయి. అక్కడే ఖమేనీ నివాసంతో పాటు ఇరాన్ అధ్యక్ష కార్యాలయం ఉంది.ఈ క్రమంలోనే అక్కడ దాడులు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.స్థానిక మీడియా దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించింది.

**మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీ:** ఇటీవల ఉండగా ఇరాన్ మిలిటరీ చీఫ్‌గా అమీర్ హతామీని నియమించినట్లు ఖమేనీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి చెందిన విషయం తెలిసిందే. 2013 నుంచి 2023 వరకు హతామీ ఈ దేశ రక్షణ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ 'రైజింగ్ లయన్' పేరుతో గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్‌పై ఇజ్రాయెల్ పెద్దఎత్తున దాడులకు దిగింది. ఈ దాడిలో టెహ్రాన్ పలు కీలకమైన మిలిటరీ అధికారులను, అణుశాస్త్రవేత్తలను కోల్పోయింది. దీనికి టెహ్రాన్ ప్రతిదాడులను కూడా చేసింది. టెల్‌అవీవ్ చేసిన దాడుల్లో 78 మంది ఇరాన్ పౌరులు మృతి చెందగా, 329 మంది గాయపడ్డారు.

# యేళ్లతరబడి చేసిన గూఢచర్యంతోనే విజయం

## అణుస్థావరాలు, శాస్త్రవేత్తల హత్యలపై ఇజ్రాయెల్ సైన్యం

**జెరూసలెం, జూన్ 14:** ఇరాన్ అణు కార్యక్రమానికి చెందిన కీలక వ్యక్తులపై ఇజ్రాయెల్ ఏళ్ల తరబడి రహస్యంగా నిఘా పెట్టింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు అత్యంత రహస్యంగా సాగించిన ఈ ఆపరేషన్‌లో భాగంగా, ఇరాన్ అణు శాస్త్రవేత్తలను ట్రాక్ చేసి, వారిలో తొమ్మిది మందిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) శనివారం ప్రకటించింది. ఇరాన్ అణు కార్యక్రమం లక్ష్యంగా శుక్రవారం తెల్లవారుజామున ప్రారంభించిన సైనిక చర్య తొలి దశలోనే ఈ కీలక విజయం సాధించినట్లు వెల్లడించింది. ఈ ఆపరేషన్ వివరాలను వెల్లడిస్తూ, ఇరాన్ అణు ఆశయాలకు ఇది చాలా పెద్ద దెబ్బ అని ఐడీఎఫ్ వివరించింది. హతమైన తొమ్మిది మంది శాస్త్రవేత్తలు ఇరాన్ అణుబాంబు తయారీలో అత్యంత కీలక పాత్ర పోషించారని,



చంపబడిన శాస్త్రవేత్తలు, నిపుణులు అందరూ ఇరాన్ అణు ప్రాజెక్టులో ముఖ్యమైన జ్ఞాన వనరులు. వీరికి అణ్వాయుధాల అభివృద్ధిలో దశాబ్దాల అనుభవం ఉందని సైన్యం తెలిపింది. ఈ దాడుల్లో మరణించిన వారిలో అణు ఇంజనీరింగ్ నిపుణుడు ఫెరీదూన్ అబ్బాసీ, భౌతిక శాస్త్రవేత్త మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, రసాయన ఇంజనీరింగ్ నిపుణుడు అక్బర్ మొతలేబి జాదే, మెటీరియల్స్ ఇంజనీరింగ్ నిపుణుడు సయీద్ బర్జీ, భౌతిక శాస్త్రవేత్త అమీర్ హసన్ ఫఖాహీ, రియాక్టర్ ఫిజిక్స్ నిపుణుడు అబ్ద్ అల్‌హమీద్ మినౌషెహ్ర్, భౌతిక శాస్త్రవేత్త మన్సూర్ అస్గరీ, అణు ఇంజనీర్ అహ్మద్ రెజా జోల్ఫాఘరీ దర్యాణీ, మెకానికల్ నిపుణుడు అలీ బఖౌయీ కతిరిమీ ఉన్నట్లు గుర్తించారు. వీరిలో చాలా మంది, 2020లో హత్యకు గురైన ఇరాన్ అణు ప్రాజెక్టు పితామహుడుగా పరిగణించబడే దివంగత అణు శాస్త్రవేత్త మొహ్సెన్ ఫక్రిజాదేకు వీరంతా వారసులని ఐడీఎఫ్ పేర్కొంది. శుక్రవారం ఉదయం టెహ్రాన్‌పై జరిపిన వైమానిక దాడుల్లో ఈ శాస్త్రవేత్తలను హతమార్చినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. ఇదే దాడుల్లో ఆరుగురు ఉన్నత స్థాయి అధికారులతో సహా డజన్ల కొద్దీ సీనియర్ సైనిక కమాండర్లు కూడా మరణించినట్లు పేర్కొంది. ఇరాన్ అగ్రశ్రేణి అణు శాస్త్రవేత్తలపై ఏళ్ల తరబడి సాగించిన రహస్య గూఢచర్య సమాచార సేకరణ ఫలితంగానే ఈ దాడులు సాధ్యమయ్యాయని ఐడీఎఫ్ వెల్లడించింది. వర్గీకరించిన, రహస్య ఐడీఎఫ్ ప్రణాళికలో భాగంగా గత ఏడాది కాలంలో మరింత తీవ్రతరం చేసిన లోతైన ఇంటెలిజెన్స్ పరిశోధనల అనంతరమే ఈ శాస్త్రవేత్తల నిర్మూలన సాధ్యమైందని ఐడీఎఫ్ తెలిపింది. డజన్ల కొద్దీ ఇంటెలిజెన్స్ పరిశోధకులు ఇరాన్ అణు వ్యవస్థలోని కీలక వ్యక్తులను ట్రాక్ చేస్తూ సంవత్సరాల తరబడి ఈ రహస్య ఆపరేషన్‌పై పనిచేశారని పేర్కొంది.

# ఎయిర్ ఇండియా విమానాల్లో తనిఖీలు

## భద్రతా ఆడిట్ నిర్వహణకు ఆదేశం!

**న్యూఢిల్లీ, జూన్ 14:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై యావత్ ప్రపంచం దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తోంది. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎయిరిండియా బోర్డు అప్రమత్తమైంది. ఎయిరిండియాకు చెందిన అన్ని విమానాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. విమాన ప్రమాదంలో 274 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో అంతర్గత ఆడిట్ నిర్వహించాలని ఎయిరిండియా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. విమానాల కండిషన్, వాటి నిర్వహణ పద్ధతులు, ఇలా వివిధ శాఖలపై సమీక్ష కూడా చేయించడంపై ఎయిరిండియా చైర్మన్, సిఇఒ సిద్ధమయ్యారు. భద్రతా ఆడిట్ నిర్వహణకు ఎయిరిండియా బోర్డును ఆదేశించారని తెలుస్తోంది. అంతేకాకుండా ఈ ఘటనపై మరో విచారణ చేపట్టనుంది. ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచడం, వారికి సమగ్ర శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించడంపై దృష్టి పెట్టింది. విమాన ప్రమాదంపై అన్ని దర్యాప్తు సంస్థలకు సహకరిస్తామని ఎయిరిండియా పేర్కొంది. కాగా అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా ఫ్లయిట్ నెంబర్ ఎఐ-171 విమానం ఇటీవల కూలిపోయిన సంగతి తెలిసిందే. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘానినగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ప్రమాదంలో 274 మంది మృతి చెందారు. అయితే ఈ ప్రమాదంపై స్వయంగా దర్యాప్తు చేపట్టేందుకు ఎయిరిండియా సిద్ధమైంది. ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర తనిఖీలు చేపడుతోంది.

# మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఎన్ఐఎ విస్తృత సోదాలు!

**న్యూఢిల్లీ,జూన్ 14:** మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్ఐఎ దాడులు ముమ్మరం చేసింది. నిషేధితసంస్థ హిజబ్ ఉత్ తహ్రీర్(హెచ్‌యుటి) కార్యకలాపాలు ముమ్మరంగా సాగిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడులు ముమ్మరం చేసింది. అంతేకాకుండా ముస్లిం యువతను ఉగ్రవాదంవైపు మళ్లిస్తోందన్న ఆరోపణలున్నాయి. భోపాల్‌లోని రెండుప్రాంతాల్లోను, రాజస్థాన్‌లోని ఝలావార్‌లోను దాడులు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఇలాంటి ఉగ్రకార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలను కట్టడిచేసే లక్ష్యంతోనే గతనెలలో కొన్ని అనుమానాస్పద సంస్థలపై కేసులు నమోదుచేసి దాడులు సోదాలు ప్రారంభించింది. భారత్‌లోప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని హింసద్వారా కూలదోయాలన్న బలమైన సిద్ధాంతంతో ఉగ్రవాదాన్ని విస్తృత ప్రచారం చేస్తున్న ఇలాంటి సంస్థలపైనే చర్యలు తీసుకునేందుకు ఎన్ఐఎకు ప్రత్యేక అధికారాలున్నాయి. షరియాలా అధ్వర్యంలోని ఇస్లామిక్ రాజ్య స్థాపన కావాలన్న ఉగ్రవాద సిద్ధాంతాలను సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో ఈ దాడులు జరుపుతున్నారు.

### ఇరాన్, ఇజ్రాయెల్ ఉద్రిక్తతల నేపథ్యంలో

# అంతర్జాతీయ విమానసర్వీసుల దారిమళ్లింపు

## సూచనలు జారీచేసిన ఇండిగో, ఎయిరిండియా

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య తీవ్రమవుతున్న ఉద్రిక్తతలు విమాన ప్రయాణాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా ఇరాన్ తన గగనతలాన్ని మూసివేయడంతో పొరుగున ఉన్న కొన్ని ప్రాంతాలలో కూడా విమాన రాకపోకలపై ఆంక్షలు విధించారు. ఈ పరిణామాల నేపథ్యంలో భారత్‌కు చెందిన ప్రముఖ విమానయాన సంస్థలు ఎయిర్ ఇండియా, ఇండిగో తమ ప్రయాణికుల కోసం కీలకమైన సూచనలు జారీ చేశాయి. ఇరాన్ సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం, దానికి ప్రతిగా ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు దిగడంతో ఇరు దేశాల మధ్య సంఘర్షణ తీవ్రస్థాయికి చేరింది. ఫలితంగా ఇరాన్, ఇరాక్, జోర్డాన్, ఇజ్రాయెల్ మీదుగా ఉన్న గగనతలాలను మూసివేయాల్సి వచ్చింది. ఇది ఆసియా, యూరప్ మధ్య నడిచే కీలకమైన సుదూర విమాన మార్గాలను ప్రభావితం చేస్తోంది. దీంతో భారత్ నుంచి



పశ్చిమ దేశాలకు వెళ్లే విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా అమెరికా, ఉత్తర అమెరికా, యూరప్ వెళ్లే పలు విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించింది. గగనతల మూసివేత కారణంగా భద్రతాపరమైన ఆందోళనలతో విమానాలను దారి మళ్లించడం లేదా అవి బయలుదేరిన ప్రాంతానికే తిరిగి వచ్చే అవకాశం ఉందని తెలిపింది. లండన్ హీత్రో నుంచి ముంబయి వస్తున్న విమానాన్ని వియన్నాకు మళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఇండిగో కూడా ప్రయాణికులకు ఒక సూచన జారీ చేసింది. విమానాల మార్గాలను సర్దుబాటు చేయడం వల్ల ప్రయాణ సమయం పెరగవచ్చని, కొన్ని విమానాలు ఆలస్యం కావచ్చని పేర్కొంది. ఈ పరిస్థితుల దృష్ట్యా ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ విమాన ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు విమానయాన సంస్థల వెబ్‌సైట్లు లేదా మొబైల్ యాప్‌లలో తనిఖీ చేసుకోవాలని రెండు సంస్థలూ కోరాయి. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని, అవసరమైనప్పుడు తదుపరి సూచనలను జారీ చేస్తామని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మధ్యప్రాచ్యం మీదుగా భారత్ నుంచి యూరప్ వెళ్లే ప్రయాణికులపై విమానాల దారి మళ్లింపు, ప్రయాణ సమయం పెరగడం వంటివి గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ఉద్రిక్తతలు మరింత పెరిగితే, విమానయాన సంస్థలు, ప్రయాణికులు మరిన్ని అంతరాయాలకు సిద్ధంగా ఉండాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇరాన్‌ఇజ్రాయెల్ సంఘర్షణ విమాన ప్రయాణాలకు సవాళ్లను విసురుతుండగా ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి ఎయిర్ ఇండియా, ఇండిగో ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, తమ విమానయాన సంస్థల నుంచి వచ్చే తాజా సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని సూచించాయి.

# విమాన దుర్ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్న కేంద్రమంత్రి

## నా తండ్రి ప్రమాదంలోనే మరణించారు: రామ్మోహన్ నాయుడు

**న్యూఢిల్లీ, జూన్ 14:** అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన దుర్ఘటనను పౌరవిమానయానశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విమానయాన భద్రతపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనాస్థలిలో సహాయ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గుజరాత్ ప్రభుత్వం, పౌరవిమానయాన శాఖ సంయుక్తంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఘటన జరిగిన వెంటనే మంటలార్పి మృతదేహాలను అక్కడి నుంచి తరలించాం. దుర్ఘటనపై విచారణకు తక్షణమే అయిదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే మరికొంతమంది



సభ్యులను బృందంలో చేరుస్తాం. ఘటనాస్థలిలో బ్లాక్‌బాక్స్ దొరికింది. దానిని విశ్లేషించిన తర్వాత ఏం జరిగిందనేది పూర్తిగా తెలుస్తుంది. అందులో ఏముందో తెలుసుకునేందుకు మేమూ ఆతృతగా ఎదురుచూస్తున్నాం. దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాల బాధను అర్థం చేసుకోగలను. నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. ఆ బాధ నాక్కూడా తెలుసు. హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాం. ప్రత్యేక అధికారులతో, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ సభ్యులు దోహదపడతారు. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత తగిన సమయంలో మీడియాకు సమాచారమిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతందని భావిస్తున్నాం. అంతేకాకుండా బోయింగ్ 787 సిరీస్‌ను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశించామని రామ్మో హన్ నాయుడు మీడియాకు తెలిపారు.

# ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ,జూన్ 14:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఉపశమనం కలిగించింది. ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగించింది. ఈ ఉచిత సేవలకు వాస్తవానికి శనివారంతో గడువు ముగియాల్సి ఉండగా, దానిని మరో ఏడాది పాటు, అంటే 2026 జూన్ 14వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు యూఐడీఏఐ 'ఎక్స్' వేదికగా ప్రకటించింది. ఆధార్‌ను అప్‌డేట్‌గా ఉంచేందుకు డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని మరోసారి కల్పిస్తున్నామని, దీనివల్ల లక్షలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని యూఐడీఏఐ వెల్లడించింది. ఆధార్ కార్డులోని వివరాలను ఎప్పటికప్పుడు తాజాగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం గుర్తింపు ధృవీకరణ పత్రం (పీఓఐ), చిరునామా ధృవీకరణ పత్రం (పీఓఏ)లను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తోంది. వివాహం, ఉన్నత చదువులు లేదా ఉద్యోగ రీత్యా నివాసం మారిన వారికి ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుంది. అలాగే, ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయిన ప్రతి ఒక్కరూ తమ వివరాలను తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలని యూఐడీఏఐ గతంలోనే స్పష్టం చేసింది. ఈ ఉచిత అప్‌డేట్ సేవలను 'మై ఆధార్' పోర్టల్ ద్వారా పొందవచ్చు. గతంలో ఆధార్ కేంద్రాలకు వెళ్లి వివరాలను మార్చుకోవాలంటే రూ. 50 రుసుము చెల్లించాల్సి ఉండేది. ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఎటువంటి ఖర్చు లేకుండానే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చు. ముందుగా యూఐడీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి, మీ ఆధార్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేసి లాగిన్ అయిన తర్వాత, మీ ప్రస్తుత వివరాలు తెరపై కనిపిస్తాయి. వాటిని ఒకసారి సరిచూసుకుని, ఏవైనా మార్పులు ఉంటే వాటిని సరిచేయాలి. లేదా అన్నీ సరిగ్గా ఉంటే, ఆ వివరాలను ధృవీకరించి 'నెక్స్ట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఆ




తర్వాత, అవసరమైన డాక్యుమెంట్లను డ్రాప్‌డౌన్ జాబితా నుంచి ఎంచుకోవాలి. వాటి స్కాన్ చేసిన కాపీలను అప్‌లోడ్ చేసి, 'సబ్మిట్' బటన్‌పై క్లిక్ చేయాలి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత మీకు 14 అంకెల 'అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్' (యూఆర్ఎన్) వస్తుంది. ఈ నంబర్‌తో మీ అప్లికేషన్ స్టేటస్‌ను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.



# అసోంలో ఉద్రిక్తత

## ధుబ్రిలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు

**గువాహతి, జూన్ 14:** మతపరమైన ఉద్రిక్తతలు మరింతపెరగడంతో ధుబ్రి ప్రాంతంలో ఇప్పటి వరకూ 38 మందిని అరెస్టు చేసారని, పరిస్థితులను నియంత్రించేందుకు ఆప్రాంతంలో కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు కూడా జారీచేసామని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వశర్మ చెప్పారు. ఇప్పటికే ఆజిల్లా సీనియర్ ఎస్పీ నవీన్‌సింగ్‌ను బదలీచేసామని, హైలా కండి ఎస్ఎస్‌పి లీనా డోలేను ఆయన స్థానంలో నియమించినట్లు చెప్పారు. గొడ్డుమాంసం తల కనిపించిన వివాదానికి సంబంధించి ధుబ్రిలో తీవ్ర స్థాయిలో మతవిద్వేషాలు పెరిగిపోయాయి. ఈద్ సందర్భంగా గొడ్డుమాంసం గోవధ జరిగిందన్న అనుమానాలతో ఘర్షణలు చెలరేగాయి. మరుసటిరోజే ఒక దేవాలయం ముందు గోవు తలను ఉంచడంపై ఘర్షణలు పైకిలేచాయి. ఈనెల 9వ తేదీనుంచి నిషేధపుటుత్తర్వులు అమలులో ఉన్నాయని, మరుసటిరోజు సడలించామని, శాంతిభద్రతలు కొంతమేర మెరుగుపడినట్లు చెప్పారు. ధుబ్రి పర్యటనలో శర్మ మాట్లాడుతూ ఎక్కడయినా సరే నిందితులు ఆందోళన కారులు మళ్లీ ఘర్షణలకు పాల్పడితే కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు.

ధుబ్రిజిల్లా బంగ్లాదేశ్‌కు సరిహద్దులో ఉండటంతో ఘర్షణలకు ఎక్కువ అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. నబిన్ బంగ్లా పేరిట ఒక సంస్థ ఇప్పటికే జిల్లాలో పోస్టర్లు వేసిందని, ధుబ్రి జిల్లాను బంగ్లాదేశ్‌లో విలీనంచేయాలని డిమాండ్‌తో ఈ పోస్టర్లు వెలిసాయన్నారు.

# చైనా పర్యటనకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జూన్ 14:** చైనా భారత్‌ల మధ్య అన్ని రంగాల్లోను పరస్పర సహకారం మరింత పెంపొందించుకోవడంతోపాటు రక్షణరంగంలో మరింతగా బలపడేవిధంగా భారత్ ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులోభాగంగానే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈనెల 24,25 తేదీల్లో చైనాలో పర్యటించనున్నారు. 2020లో తూర్పు లడక్‌లో తీవ్రస్థాయిలో జరిగిన సైనికప్రతిష్టంభన తర్వాత మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి కేంద్ర మంత్రిత్వప్రతినిధి బృందం చైనాలో పర్యటిస్తోంది. షాంఘై సహకారసంస్థ రక్షణరంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు రాజ్‌నాథ్‌సింగ్ వెలుతున్నారు. ఇందులో భాగంగానే చైనా రక్షణమంత్రి అడ్మిరల్ డాంగ్‌ఝున్‌తో చర్చలు జరుపుతారు. గతంలో రాజ్‌నాథ్ అడ్మిరల్ డాంగ్‌ను వియంటియేన్ లావో పిడిఆర్‌లో కలుసుకున్నారు. గత ఏడాది నవంబరులో ఆసియా రక్షణ మంత్రుల సమావేశంలో లావోపిడిఆర్‌లోనే వీరిమధ్య చర్చలుజరిగాయి. గత ఏడాది అక్టోబరులో ప్రధాని నరేంద్రమోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన



అవగాహన భేటీ అనంతరం ఈ బంధం మరింత బలపడుతుందని రక్షణరంగ నిపుణులు పేర్కొంటున్నారు. విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ చైనా ఉపవిదేశాంగమంత్రి సన్ వీడాంగ్‌తో చర్చలుజరిపారు. రెండువైపులా కూడా ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టంచేసుకోవాలనే నిర్ణయాన్ని వెల్లడించారు. ప్రజామోద యోగ్యమైన సంబంధాలు మరింత పటిష్టంచేసుకోవాలని ఈ భేటీలోనే ఇరుదేశాలు నిర్ణయించాయి. ఇందుకు తోడు ఎస్‌సిఒ సదస్సుకు వెళుతున్న రాజ్‌నాథ్ పర్యటనతో ఈ బంధం మరింత బలపడుతుందని అంచనా.

# ఎయిరిండియా పరిహారం రూ.25 లక్షలు

## ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి తక్షణ చెల్లింపులు

**న్యూఢిల్లీ,జూన్ 14:** అహ్మదాబాద్‌లో కుప్పకూలిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానంలో మృతులకు ఎయిరిండియా ప్రత్యేకించి 25 లక్షల రూపాయలు చొప్పున పరిహారం ప్రకటించింది. టాటాగ్రూప్ అందించే కోటిరూపాయల పరిహారానికి అదనంగా ఈ 25 లక్షలు చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తం తక్షణ ఉపశమనంగా చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. దీనితో ఇపుడు ప్రతి ప్యాసింజర్‌కుటుంబం 1.25 కోట్లపరిహారానికి అర్హులు అవుతారు. అయితే అంతర్జాతీయంగా మాంట్రియల్ ఒప్పందం మేరకు ఎయిరిండియా టాటాసన్స్‌కానీ మొత్తం 1.8 కోట్లరూపాయలమేర పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. స్పెషల్‌డ్రాయింగ్‌రైట్స్ ప్రకారంచూస్తే ఒక్కో ఎస్ఇడిఆర్‌రూ.120 వంతున లెక్కిస్తారు. ఈపరిహారం మొత్తం మృతిచెందిన ప్రతి ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. టాటాగ్రూప్ ఒక్కో మృతునికి రూ.కోటిరూపాయలుచొప్పున ప్రకటించింది. పరిహారం మొత్తం ఇపుడు 400 కోట్లు దాటుతుంది. అంతర్జాతీయ మాంట్రియల్ ఒప్పందం నరపకారంచూస్తే ఎయిర్‌ఇండియా 377 కోట్లు చెల్లించాలి. క్రూసిబ్బందిని కూడా కలుపుకుంటే పరిహారం మొత్తం 412 కోట్లు దాటుతుందని అంచనాలు వెలువడుతున్నాయి. మృతుల కుటుంబాల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా ముందు ఈ పరిహారం ఎలాంటి జాపనయంలేకుండా చెల్లిస్తారు. అడ్వాన్సు చెల్లింపులు 16వేల ఎస్‌డిఆర్‌లు లేదా 18 లక్షలకు తగ్గకుండా ఒక్కో ప్రయాణీకుడి కుటుంబానికి చెల్లిస్తారు. కొనుగోలు సమయంలో విమానం ధరలు 125 మిలియన్ డాలర్లనుంచి 175 మిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. భారత కరెన్సీలో చూస్తే 1040 కోట్లనుంచి 1450 కోట్లవరకూ ఉంటుందని అంచనా. ఎయిర్ ఇండియా ప్రస్తుతం 30 డ్రీమ్‌లైనర్లను నడుపుతోంది. 2012 నాటి విమానాలనుంచి ఆధునిక వెర్షన్లవరకూ అన్నింటినీ నడుపుతున్నట్లు



తేలింది. ఇపుడు విమానం పూర్తిగా ధ్వంసం కావడంతో సుమారు 130 మిలియన్ డాలర్లవరకూ నష్టం చేకూరింది. విమానం ఒక్కటే 80 మిలియన్ డాలర్లు అయితే ఆ విమానం కొనుగోలుకోసంచేసిన అప్పులు కూడా 50 మిలియన్ డాలర్లవరకూ ఉంటాయని బీమారంగ నిపుణులు చెపుతున్నారు.

**274కు పెరిగిన మృతులు:** ఎయిరిండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్‌ప్రమాదంలో మృతుల సంఖ్య మొత్తంగా 274కి పెరిగింది.వీరిలో 241 మంది విమానప్రయాణీకులు సిబ్బంది కాగా, నివాస సముదాయంలోని ప్రజలు కొందరు మరణించారు. రెండురోజులక్రితం మధ్యాహ్నం 1.38 గంటలకు అహ్మదాబాద్‌నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం బిజె మెడికల్‌కళాశాల భవనంపై కూలిపోయిన సంగతి తెలిసిందే. దుర్ఘటన సమయంలో విమానంలో 230 మంది ప్రయాణీకులు, 12 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో ఒక్కడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. 241మంది చనిపోయారు. విమానం కూలిన ప్రాంతంలోని బిజె వైద్యకళాశాల మెడికోల వసతిగృహం సముదాయం ధ్వంసం అయింది. తొలుత 24 మంది మృతిచెందారు. ఇపుడు ఆసంఖ్య 33కి పెరిగింది. దీనితో ఈ దుర్ఘటనలో మొత్తం మృతుల సంఖ్య 274కి చేరింది.

# మణిపూర్‌లో భారీగా ఆయుధాలు, సామాగ్రి రికవరీ

**ఇంఫాల్,జూన్ 14:** మణిపూర్‌పోలీసులు, భద్రతా దళాలు సుమారుగా 300 తుపాకులు, భారీ ఎత్తున ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఏకకాలంలో జరిపిన దాడులు, తనిఖీల్లో భారీ ఎత్తున మందుగుండు సామగ్రి లభించింది. మొత్తం 328 తుపాకులు రికవరీచేసారు. వీటిలో ఎస్ఎల్ఆర్ 151, ఇన్సాస్65 తుపా కులు, ఇతరత్రా 73, కార్బైన్లుఐదు, ఎంపి5 రైఫిల్స్ రెండు, ఎల్ఎంజి12, ఎకె సిరీస్ రైఫిల్స్ ఆరు, ఆమోఘ్ రైఫిల్స్ రెండు,మోర్టార్ ఒకటి, పిస్టళ్లు ఆరు, బ్యారెల్స్ రెండు, ఎఆర్15 తుపాకి ఒకటి ఫ్లేర్‌గన్స్ రెండు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర అదనపు డిజిపి లహరి దోర్జీ లాతో మాట్లాడుతూ ఇంటెలిజెన్స్‌సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగి స్వాధీనం చేసుకోగలిగారన్నారు.

# వద్దనుకున్న సీటే కాపాడింది

## బోయింగ్ 11ఎ సీటుపై ఆసక్తికర చర్చ


**అహ్మదాబాద్,జూన్ 14:** సాధారణంగా విమాన ప్రయాణాల్లో సౌకర్యవంతమైన సీటు కోసం అదనంగా డబ్బు చెల్లించడానికి కూడా ప్రయాణికులు సిద్ధపడతారు. బోయింగ్ విమానాల్లో ప్రయాణించే చాలా మంది 11ఏ సీటును అంతగా ఇష్టపడరు. అయితే, అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం ఈ సీటుపై ఉన్న అభిప్రాయాన్ని పూర్తిగా మార్చేసింది. బోయింగ్ విమానాల్లో 11ఏ సీటును ఇష్టపడకపోవడానికి మూఢనమ్మకమేమీ కారణం కాదు ఈ సీటు విమానం బాడీకి పక్కనే ఉంటుంది కానీ విండో ఉండదు. సరిగ్గా దీని వెనక ఉండే 12ఏ సీటుకు విండో ఉంటుంది. బోయింగ్ 737, 787 వంటి విమానాల్లో క్యాబిన్ ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థకు సంబంధించిన డక్ట్ సరిగ్గా 11ఏ సీటు పక్కగా వెళ్తుంది. దీనివల్ల అక్కడ కిటికీ ఏర్పాటు చేయడానికి వీలుండదు. ఇది ఎమర్జెన్సీ మార్గం పక్కన ఉండే సీటే అయినప్పటికీ, ప్రయాణ సమయంలో చిన్న బ్యాగులను కాళ్ల దగ్గర ఉంచుకోవడానికి వీలుకాకపోవడం కూడా కొందరికి అసౌకర్యంగా అనిపిస్తుంది. వస్తువులు తీసుకోవడానికి పదేపదే లేచి నిలబడాల్సి వస్తుంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో ప్రయాణికులు అందరూ మరణించినా 11ఏ సీటులో కూర్చున్న బ్రిటన్ పౌరుడు విశ్వాస్ కుమార్ రమేశ్ మాత్రమే అద్భుత రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు. దీనిపై విమానయాన విశ్లేషకుడు గై లీచ్ అభిప్రాయం ప్రకారం ప్రమాద సమయంలో 11ఏ సీటు విమానం నుంచి బయటకు విసిరేయబడి ఉండవచ్చని, అందుకే రమేశ్‌కు తీవ్ర గాయాలు కాలేదన్నారు.

ఈ ఘటనతో ఒకప్పుడు ఎవరూ వద్దనుకున్న 11ఏ సీటు, ఇప్పుడు ఒక అదృష్టానికి ప్రతీకగా మారిందనే చర్చ మొదలైంది.

ఆట

## ఆసియా జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో..

# ప్రణతికి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు చెందిన ప్రణతి నాయక్ వాల్ట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది దక్షిణ కొరియాలోని జెచియోన్ జిమ్నాసియంలో శనివారం జరిగిన ఈ ఈవెంట్‌లో చైనాకు చెందిన యిహాన్ జాంగ్ మెదటి స్థానంలోను, వియత్నాంకు చెందిన న్గుయెన్ థి క్విన్హ్ రెండో స్థానంలో నిలిచింది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రణతి అథ్లెట్ మొత్తం 13.466 స్కోరు సాధించి మూడో ప్లేస్ దక్కించుకుంది. దీంతో ప్రణతికి ఆసియా ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్‌షిప్‌లో మూడో కాంస్య పతకం లభించింది. ఈ పోటీలో ఉన్న మరో భారతీయ క్రీడాకారిణి ప్రొటిష్ట సమంత మొత్తం 13.016 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచి పోడియం స్థానాలకు చేరుకోలేక పోయింది. కాగా ఈ ఈవెంట్‌లో ప్రణతి కాంస్య పతకాన్ని సాధించడంతో, కాంటినెంటల్ ఛాంపియన్‌షిప్‌లలో అత్యధిక పతకాలు సాధించిన భారతీయురాలిగా నిలిచింది, 2016 రియోడి జనీరో ఒలింపిక్స్ స్టార్ దీపా కర్మాకర్ రెండు పతకాలు గెలుచుకున్న రికార్డును అధిగమించింది. గత సంవత్సరం 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించలేక పోయిన ప్రణతి ఈ సంవత్సరం మంచి ఫామ్‌లో ఉంది. ఫిబ్రవరిలో టర్కీలోని అంటాల్యాలో జరిగిన 2025 సీ।బి ప్రపంచ కప్‌లో ఆమె మూడవ స్థానంలో నిలిచింది.

# వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా

## 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చిత్తు




**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్-2023-25 విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఆస్ట్రేలియా అందించిన 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన సౌతాఫ్రికా, ఎట్టకేలకు ఐసీసీ ట్రోఫీల్లో బ్యాడ్ లక్ ముద్రను చెరిపేసుకుంది. ఈ క్రమంలో తొలిసారి డబ్ల్యూటీసీ టైటిల్‌ను దక్షిణాఫ్రికా సొంతం చేసుకుంది. శనివారం సౌతాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. దీంతో సౌతాఫ్రికా 27 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అంతకుముందు సౌతాఫ్రికా జట్టు 1998లో ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. లండన్‌లోని లార్డ్స్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో 282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. సఫారీ బ్యాటర్లలో ఐడెన్ మార్క్‌క్రమ్ (136) పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ టెంబా బవుమా (66) హాఫ్ సెంచరీ బాదగా, డేవిడ్ బెడింగ్ హామ్ (21 నాటౌట్) రాణించాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ మూడు వికెట్లు తీశాడు. పాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్‌లు చెరో ఓ వికెట్ తీశారు. 282 పరుగుల లక్ష్య ఛేదనలో మూడో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా రెండు వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. మార్‌క్రమ్ (102), బవుమా(65) క్రీజులో ఉన్నారు. దక్షిణాఫ్రికా విజయానికి మరో 69 పరుగులు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో విజయమే లక్ష్యంగా నాలుగో రోజు ఆటను 213/2 స్కోరు వద్ద కొనసాగించిన దక్షిణాఫ్రికాకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఓవర్ నైట్ స్కోరుకు మరో పరుగు మాత్రమే జత చేసిన కెప్టెన్ టెంబా బవుమా కమిన్స్ బౌలింగ్‌లో అలెక్స్ కేరీ క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్‌కు చేరుకున్నాడు. జట్టు విజయానికి మరో 6 పరుగులు అవసరమైన దశలో మార్‌క్రమ్, హేజిల్‌వుడ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. మార్‌క్రమ్, డేవిడ్ బెడింగ్‌హామ్ జోడి ఐదో వికెట్‌కు 35 పరుగులు జోడించారు. వికెట్ కీపర్ కైల్ వెర్రెయిన్ (7 నాటౌట్) జతగా డేవిడ్ బెడింగ్‌హామ్ జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆ తరువాత దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. ఆసీస్‌కు 74 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆసీస్ ఆలౌట్ కాగా, సఫారీల ముందు 282 లక్ష్యం నిలిచింది. ఈ లక్ష్యాన్ని దక్షిణాఫ్రికా ఛేదించి డబ్ల్యూటీసీ విజేతగా నిలిచింది.

# మహిళల హాకీ ప్రో లీగ్‌లో ఆస్ట్రేలియా గెలుపు

## 2-3 తేడాతో భారత్ మహిళా జట్టు ఓటమి



న్యూఢిల్లీ: ఎన్ఐహెచ్ మహిళల ప్రో లీగ్‌లో భారత్ మహిళా హాకీ జట్టు ఓటమి పాలైంది. భారత్ జట్టు ఆస్ట్రేలియాపై ధైర్యంగా పోడాడినా ఫలితం లేకుండా పోయింది. ఈ లీగ్ మ్యాచ్‌లో టీమిండియా 2-3 తేడాతో పరాజయం చెందింది. లండన్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో కోర్ట్నీ స్కోనెల్ (16వ నిముషం), లెక్సీ పికరింగ్ (26వ నిముషం) ఫీల్డ్ గోల్స్, టాటమ్ స్టీవర్ట్ (35వ నిముషం) పెనాల్టీ స్ట్రోక్ కన్వర్షన్ ద్వారా ఆస్ట్రేలియా 3-0 ఆధిక్యంలో నిలిచింది. అయితే దీపిక, నేహా రెండు పెనాల్టీ కార్నర్ గోల్స్ చేయడం ద్వారా ఎండ్స్ మారిన తర్వాత భారత్ తిరిగి పుంజుకుంది. భారత్ ప్లేయర్లు ప్రారంభంలోనే గోల్స్ మార్చిడికి ప్రయత్నించినప్పటికీ దృఢమైన ఆస్ట్రేలియన్ రక్షణను ఛేదించడంలో విఫలమైంది. 9వ నిముషంలో ఆస్ట్రేలియాకు తొలి పెనాల్టీ కార్నర్ లభించినా, కానీ భారత్ దాన్ని గట్టిగా అడ్డుకుంది. 13వ నిముషంలో ఆస్ట్రేలియా కీపర్ అలీషా పవర్ చేసిన అద్భుతమైన డబుల్ సేవ్ ద్వారా భారత్ గోల్ చేయడంలో వెనుకబడింది. రెండవ క్వార్టర్ ప్రారంభమైన ఒక నిముషంలో భారత్ చేసిన డిఫెన్సివ్ లాప్ తర్వాత స్కోనెల్ గోల్ చేశాడు. 6 నిముషాల తర్వాత పికరింగ్ గోల్ చేయడంతో ఆసిస్ ఆధిక్యం రెట్టింపైంది. మొదటి, రెండు క్వార్టర్లలో ఆసిస్ 2-0తో ఆధిక్యాన్ని పొందింది. మూడో క్వార్టర్ ప్రారంభైన 5 నిముషాల్లో ఆస్ట్రేలియా పెనాల్టీ కార్నర్‌ను సాధించడంతో స్కోరు 3-0కు చేరింది. అయితే చివరి క్వార్టర్‌లో భారత్‌కు చెందిన దీపిక ఆస్ట్రేలియాపై తీవ్రంగా వత్తిడి తెచ్చి, వారి మొదటి పెనాల్టీ కార్నర్ నుండి ఆధిక్యాన్ని తగ్గించింది. చివరిగా గోల్ చేసిన 8 నిముషాల తర్వాత భారత్‌కు మరో పెనాల్టీ కార్నర్ లభించడంతో 3-2కు స్కోరు చేసింది. ఈసారి నేహా రీబౌండ్ ద్వారా గోల్ చేసింది. సమయానికి 2 నిముషాల ముందు పెనాల్టీ కార్నర్ ద్వారా గోల్‌ను సమం చేసే గొప్ప అవకాశం వచ్చినా భారత్ దాన్ని వృధా చేసుకుంది.

## పురుషుల హాకీ ప్రో లీగ్‌లో వరుసగా ఐదోసారి

# భారత్ ఓటమి

## 2-3 తేడాతో ఆస్ట్రేలియా గెలుపు



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ హాకీ ప్రో లీగ్ 2024-25 యూరోపియన్ లెగ్ తొలి మ్యాచ్‌లో వరుసగా ఐదోసారి భారత్ ఓటమి చెందింది. బెల్జియంలోని అంట్వెర్ప్ వేదికగా శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ పురుషుల జట్టు 2-3 తేడాతో తన చిరకాల ప్రత్యర్థి ఆస్ట్రేలియా చేతిలో పరాభం చెందింది. అంతకు ముందు వరుసగా నాలుగు పరాజయాలు మూటగట్టుకున్న టీమిండియా తాజాగా మరోసారి ఓటమి పాలైంది. మ్యాచ్ ప్రారంభంలో ఆస్ట్రేలియామొదటి 5 నిమిషాల్లోనే ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.మొదటిక్వార్టర్‌లో ఆస్ట్రేలియా దూకుడుగా కనిపించినప్పటికీ, భారత డిఫెన్స్ మంచి మ్యాన్‌మార్కింగ్‌ను ప్రదర్శించి, ప్రత్యర్థికి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 8వ నిముషంలో 1-0తో భారత్‌కు తొలి ఆధిక్యాన్ని అందించాడు. రెండు జట్ల నుండి ఎండ్ టు ఎండ్ దాడితో భారత్ స్వల్ప ఆధిక్యంతో మొదటి అర్ధభాగం ముగిసింది. 35వ నిముషంలో అభిషేక్ బ్రేస్ గోల్స్‌తో భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేయడంతో 2-0 స్కోరు నమోదైంది. అయితే 42వ నిముషంలో నాథన్ ఎఫ్రామస్ సులభంగా గోల్ చేసి లోటును 1కి తగ్గించడంతో మూడో క్వార్టర్ ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 2-1కి చేరుకుంది. 55వ నిముషంలో జో రింటాలా సూరజ్‌పై శక్తివంతమైన డ్రాగ్‌ఫ్లిక్ కొట్టడంతో ఆస్ట్రేలియా తన ఆరో ప్రయత్నంలో పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మార్చుకోవడంతో స్కోరు 2-2తో సమమైంది. ఇదే స్ఫూర్తితో 60వ నిముషంలో హేవార్డ్ పెనాల్టీ కార్నర్‌లో టామ్ క్రెయింగ్ చైసిన కీలకమైన డిఫ్లెక్షన్ సూరజ్ కార్కెరాను ఔట్ చేసి, చివరి నిముషంలో ఆస్ట్రేలియాకు 2-3తో ఆధిక్యాన్ని అందించాడు.

# తొలిసారి జైపూర్ విజయం

## 8-7 తేడాతో ఢిల్లీ ఓటమి.. హైదరాబాద్ అమ్మాయి శ్రీజ అద్భుత ప్రదర్శన



**న్యూఢిల్లీ:** దబాంగ్ ఢిల్లీని ఓడించి జైపూర్ పేట్రియాట్స్ తొలిసారిగా అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. శనివారం జరిగిన చివరి గేమ్‌లో హైదరాబాద్ అమ్మాయి అకుల శ్రీజ అద్భుతమైన ప్రదర్శన చేయడంతో జైపూర్ విజయం సాధించింది. భారత స్టార్ శ్రీజ తన అజేయంగా ఆటను కొనసాగించగా, రైజింగ్ స్టార్ యశాంష్ మాలిక్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్ జ్ఞానశేఖరన్‌ను దెబ్బతీశాడు. ఫలితంగా జైపూర్ పేట్రియాట్స్ దబాంగ్ ఢిల్లీ టీటీసీపై 8-7 తేడాతో ఉత్కంఠభరితమైన విజయంతో అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ సీజన్ 6 గ్రాండ్ ఫైనల్‌కు చేరుకుంది. కాగా యషాన్ష్ ఢిల్లీ కెప్టెన్ సత్యన్‌పై 2-1 తేడాతో విజయం సాధించి అతిపెద్ద సంచలనాన్ని సృష్టించగా, శ్రీజ చివరి మ్యాచ్‌లో దియా చిటాలేపై స్వల్ప తేడాతో విజయాన్ని నమోదు చేసింది. సెమీఫైనల్‌లో జైపూర్ పేట్రియాట్స్ తొలి రౌండ్‌ను గెలుచుకుంది. కనక్ ఝూ 2-1 తేడాతో ఇజాక్ క్వెక్‌పై విజయం సాధించి, తన తొలి రోజు ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. క్వెక్ తొలి ఆటను 11-7తో కైవసం చేసుకుని ఆరంభ వేగాన్ని నియంత్రించాడు. కానీ ఝూ గోల్డెన్ పాయింట్‌లో ఫోర్‌హ్యాండ్ విజేతతో ఉత్కంఠభరితమైన రెండవ గేమ్‌ను సాధించి, నిర్ణయాత్మక ఆటను పూర్తి చేశాడు. ఫామ్‌లో ఉన్న బ్రిట్ ఈర్లాండ్ ఇచ్చిన బలమైన ఆరంభాన్ని అధిగమించి 2-1 తేడాతో గెలిచిన మరియా జియావో ద్వారా ఢిల్లీ త్వరగా సమం చేసింది. ఆ తర్వాత ఢిల్లీ ద్వయం సత్యన్ మరియు జియావో జీత్ చంద్ర మరియు ఈర్లాండ్‌లను ఓడించి తమ జట్టును ముందుకు తీసుకెళ్లే యత్నం చేశాడు. గోల్డెన్ పాయింట్‌పై గెలిచేందుకు ఓపెనర్‌లో మూడు గేమ్ పాయింట్లను సేవ్ చేసిన తర్వాత, రెండవ గేమ్‌లో మళ్ళీ వెనుకబడి 11-9 తేడాతో ఆ జట్టును కైవసం చేసుకున్నాడు. మూడవ గేమ్‌లో సత్యన్ 11-6 తేడాతో విజయం సాధించి, టైను 6-6తో సమం చేశాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో, దియా 1-5 తేడాతో వెనుకబడినప్పటికీ, శ్రీజ తొలి గేమ్‌ను 11-9 తేడాతో కైవసం చేసుకుంది. దబాంగ్ ఢిల్లీ టీటీసీ ఆశలు సజావుగా సాగుతుండగా, దియా 2వ గేమ్‌లో 11-6 తేడాతో బలమైన విజయం సాధించింది. చివరి గేమ్ హోరాహోరీగా సాగింది, ఇద్దరు ప్యాడర్లు 8-8తో సమంగా నిలిచారు, ఆ తర్వాత శ్రీజ జైపూర్‌ను ఫైనల్‌కు చేరుకునేలా చేసింది.

# తగ్గేదేలే అంటున్న పసిడి ధరలు..

**ముంబై, జూన్ 14:** ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల మధ్య బంగారం ధరలు పెరిగాయి. గత మూడు నాలుగు రోజులుగా ఎగబాకుతున్నాయి బంగారం ధరలు. శనివారం ధరలు కూడా పెరుగుతూనే ఉన్నాయి. జూన్ 13న ఉన్న ధరలతో పోలిస్తే జూన్ 14న ఉదయం6 గంటల సమయానికి దాదాపు తులం బంగారంపై ఏకంగా 2 వేల రూపాయలకునే పెరిగింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక దాడి తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య దేశ రాజధానిలో బంగారం రూ.2,200 పెరిగి రికార్డు స్థాయిలో 10 గ్రాములకు రూ. 1,01,680కి చేరుకుంది. 10 గ్రాములకు రూ. లక్ష దాటిన తర్వాత ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, రాబోయే 12నెలల్లో బంగారం 1.25లక్షలకు పెరుగుతుందా లేదా అంతకంటే ఎక్కువ ఉంటుందా? 12 నెలల్లో బంగారం ధర ఎంత ఉంటుందో బులియన్ మార్కెట్ నిపుణుల ద్వారా తెలుసుకుందాం. దేశీయ ఫ్యూచర్స్ మార్కెట్ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ధరలు చారిత్రాత్మక రికార్డును సృష్టించాయి. మొదటిసారిగా బంగారం 10 గ్రాములకు రూ.1,00,000 స్థాయిని దాటింది. ఇది ఇప్పటివరకు అత్యంత వేగవంతమైన,అతిపెద్ద పెరుగుదలగా పరిగణిస్తున్నారు నిపుణులు. ఈ పెరుగుదల వెనుక అంతర్జాతీయ పరిణామాలు, ఆర్థిక సూచికలు ముఖ్యమైన పాత్ర పోషించాయి. ముఖ్యంగా ఇరాన్ అణు



కేంద్రంపై ఇజ్రాయెల్ దాడి తర్వాత మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ మార్కెట్లలో చాలా అనిశ్చితి నెలకొంది. అటువంటి సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడి ఎంపికల వైపు మొగ్గు చూపుతారు. బంగారాన్ని ఎల్లప్పుడూ సురక్షితమైన స్వర్గధామంగా పరిగణిస్తారు. దీని కారణంగా బంగారం డిమాండ్‌లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. ఇది ధరల పెరుగుదలకు దారితీసింది. దీనితో పాటు అమెరికాలో విడుదలైన తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించిన దానికంటే తక్కువగా ఉన్నాయి. దీని వలన ఫెడరల్ రిజర్వ్ భవిష్యత్తులో వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే ఊహాగానాలు వచ్చాయి. వడ్డీ రేట్లలో కోత డాలర్‌ను బలహీనపరుస్తుంది.

# ఐఆర్‌సిటిసి ఖాతాకు ఆధార్ లింక్ చేయాల్సిందే..

**ముంబై, జూన్ 14:** మీరు ఐఆర్‌సిటిసి నుండి రైలు టిక్కెట్లు బుక్ చేసుకుంటే ఈ వార్త మీకు చాలా ముఖ్యమైనది. తత్కాల్ టికెట్ బుకింగ్ విషయంలో రైల్వేలు పెద్ద మార్పులు చేశాయి. రైల్వే ప్రతినిధి దిలీప్ కుమార్ మాట్లాడుతూ, ఇప్పుడు ఐఆర్‌సిటిసి ఖాతాను ఆధార్‌తో అనుసంధానించి ధృవీకరించిన ప్రయాణికులు మాత్రమే తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.జూలై 1, 2025 నుండి తత్కాల్ టిక్కెట్లను ఆధార్ ధృవీకరించబడిన ఖాతాల నుండి మాత్రమే బుక్ చేసుకోవచ్చు. జూలై 15 నుండి బుకింగ్ సమయంలో ఒటిపి ఆధారిత వ్యవస్థ అమలు చేస్తారు. మీ ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వచ్చిన ఒటిపిని సిస్టమ్‌లోకి నమోదు చేసినప్పుడు మాత్రమే టికెట్ బుక్ ఉత్పత్తి అవుతుంది. టికెట్ కౌంటర్లలో కూడా ఇదే ఒటిపి ధృవీకరణ వ్యవస్థ అమలు చేయనున్నారు. కౌంటర్ నుండి టికెట్ కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒటిపి అందుతుంది. మీ ఆధార్ నంబర్‌ను మీ ఐఆర్‌సిటిసి ఖాతాకు ఎలా లింక్ చేయాలో దశలవారీగా తెలుసుకుందాం. ముందుగా ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్ ఓపెన్ చేసి మీ యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌ను నమోదు చేయడం ద్వారా లాగిన్ అవ్వండి. మీ ప్రొఫైల్ లేదా ఖాతా విభాగంలో మై అకౌంట్ ఆప్షన్‌ను ఎంచుకోండి. మై అకౌంట్‌లోకి వెళ్లి లింక్ యువర్ ఆధార్



లేదా ఆథంటికేట్ యూజర్ ఆప్షన్ పై క్లిక్ చేయండి. మీరు ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడి, పేరు (ఆధార్ లో ఉన్నట్లు) నమోదు చేయవలసిన చోట కొత్త పేజీ తెరుచుకుంటుంది. తత్కాల్ టికెట్ బుకింగ్ మరొక నియమం మార్చింది. ఎసి క్లాస్ బుకింగ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైతే, ఏ ఏజెంట్ కూడా మొదటి 30 నిమిషాలు (అంటే 10:00 నుండి 10:30 వరకు)టిక్కెట్లు బుక్ చేసుకోలేరు. ఈ సమయం సాధారణ ప్రయాణికులకు మాత్రమే. గతంలో ఈ సమయం 10 నిమిషాలు మాత్రమే ఉండేది. అదేవిధంగా ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే నాన్‌ఏసీ క్లాస్ బుకింగ్‌లో 11:00 నుండి 11:30 వరకు సమయం వ్యక్తిగత ప్రయాణికులకు మాత్రమే కేటాయిస్తారు. ఈ సమయంలో ఏజెంట్లు టిక్కెట్లు బుక్ చేసుకోలేరు.

# బంగారం బాటలోనే వెండి..

**ముంబై, జూన్ 14:** వెండి ధర ఇటీవల 13 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుంది. 2025లో ఇప్పటివరకు పెట్టుబడిదారులకు ఊహించని రాబడిని అందించింది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, సురక్షితమైన ఆకర్షణ, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు వంటి అనేక అంశాలు ఈ పెరుగుదలకు కారణమని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో వెండి కొంతవరకు బంగారంతో పాటు సురక్షితమైన పెట్టుబడికి ఎంపికగా ఉంటుంది. ప్రస్తుతం బంగారం కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.లక్ష మార్కును తాకింది. ఇటీవల వెండి ధరల పెరుగుదల రిటైల్ పెట్టుబడిదారులను ఆకర్షించిందని, అలాగే వెండి నిధులలోకి పెట్టుబడులు పెరిగాయని నిపుణులు చెబుతున్నారు. సిల్వర్ ఈటీఎఫ్‌లు, సిల్వర్ ఎఫ్ఓఎఫ్‌లు వంటి నిధులు భౌతిక యాజమాన్యం లేకుండా వెండిలో పెట్టుబడి పెట్టడానికి అనుకూలమైన మార్గాన్ని అందిస్తున్నాయని చెబుతున్నారు. ముంబైలో వెండి ధర కిలోకు రూ.1,08,900గా ఉంది. గత రెండు వారాల్లో వెండి ధర దాదాపు 9శాతం పెరిగి, కిలోకు రూ.1 లక్ష నుంచి రూ.1.09 లక్షలకు చేరుకుంది. అలాగే వెండి ఫ్యూచర్స్ 36 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా సౌరశక్తి, ఎలక్ట్రానిక్స్‌లో బలమైన పారిశ్రామిక డిమాండ్, నిరంతర సరఫరా లోటు, ప్రపంచ అనిశ్చితుల మధ్య విలువైన లోహాల వైపు పెట్టుబడిదారుల మనోభావాలు మారడం వంటి అంశాల కలయిక వల్ల రేట్లు పెరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ కాలంలో పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రస్తుత వెండి ధరలు 13 సంవత్సరాల గరిష్ట స్థాయిలో ఉన్నాయని ఈ స్థాయిల్లో పెట్టుబడి పెట్టడం వల్ల అవకాశా లు, నష్టాలు రెండూ ఉంటాయనే గమనించాలని సూచిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ వాతావరణం, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, డిమాండ్ సరఫరా పరిమితులు, పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, దీర్ఘకాలంలో వెండి ధరల పెరుగు దలకు మద్దతు ఇస్తాయని నిపుణులు చెబుతు న్నారు. అంచనాలు సాను కూలంగా ఉన్నా లాభాల విషయంలో జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని వివరిస్తున్నారు.



# మార్కెట్‌కు కొత్త 'ఇవి' స్కూటర్లు..

**ముంబై, జూన్ 14:** కొత్త ఎలక్ట్రిక్ స్టార్టప్‌లు మాత్రమే కాదు.. పెద్ద ఆటో కంపెనీలు కూడా కొత్త మోడళ్లతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన విభాగంలో సందడి చేస్తున్నాయి. ఒకటి లేదా రెండు కాదు, నాలుగు కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్లు త్వరలో భారత మార్కెట్లోకి ప్రవేశించబోతున్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల హవా కొనసాగుతున్న నేపథ్యంలో కంపెనీలు సరికొత్త మోడళ్లతో ఈవీలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఈ మోడల్స్ ఏవి, అవి ఎప్పుడు మార్కెట్లోకి విడుదల అవుతాయని తెలుసుకుందాం. హోండా తన మొదటి ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసినప్పుడు సుజుకి ఎలా వెనుకబడి ఉంటుంది. అందుకే సుజుకి కూడా ఒక అడుగు ముందుకేసింది. ఇది కాకుండా ఈ స్కూటర్ గరిష్ట వేగం గంటకు 71 కి.మీ. హీరో మోటోకార్ప్ ఈ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ వచ్చే నెల జూలై 1న లాంచ్ కానుంది. ఈ స్కూటర్‌ను చిన్న గినీగి డిస్‌ప్లే, 12 అంగుళాల చక్రాలతో లాంచ్ చేయవచ్చు. ఈ స్కూటర్ వి2 మోడల్ మాదిరిగానే బ్యాటరీ ఎంపికను కలిగి ఉంటుందని భావిస్తున్నారు. కానీ ప్రస్తుతం కంపెనీ దీనిని ఎలాంటి వివరాలు ధృవీకరించలేదు. బజాజ్ చేతక్ చౌక వేరియంట్ నివేదికల ప్రకారం.. బజాజ్ త్వరలో భారత దేశంలో కస్టమర్ల కోసం సరసమైన ఎలక్ట్రిక్ స్కూటర్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఈ రాబోయే స్కూటర్ 3503 వేరియంట్ కంటే చౌకగా ఉండవచ్చు. ఈ కొత్త స్కూటర్ కంపెనీ బెస్ట్ సెల్లింగ్ వేరియంట్ అయిన చేతక్ 2903 ఆధారంగా ఉండవచ్చని తెలుస్తోంది. స్కూటర్ కస్టమర్లలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు కంపెనీ ఈ మోడల్ కంటే చౌకైన స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ రాబోయే స్కూటర్ పేరు ఆర్బిటర్ కావచ్చు.



# వాణిజ్యం

# వరల్డ్ బిలియనీర్లలో రెండోస్థానం కోల్పోయిన జెఫ్ బెజోస్

**వాషింగ్టన్, జూన్ 14:** అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానాన్ని కోల్పోయారు. ఆ స్థానాన్ని ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సొంతం చేసుకున్నారు. 243 బిలియన్ డాలర్ల సంపదతో ఎల్లిసన్ రెండో ధనవంతుడిగా నిలిచారు. ఈ విషయాన్ని ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితాలో తెలిపింది. మేతో ముగిసిన త్రైమాసికంలో ఒరాకిల్ అంచనాలను మించి ఆదాయం, లాభాలు సాధించింది. మెరుగైన వృద్ధిని సొంతం చేసుకుంది. దీంతో కంపెనీ షేర్లు పుంజుకున్నాయి. గురువారం ట్రేడింగ్ సెషన్‌లో ఏకంగా 13 శాతం పెరిగి, మొదటి సారిగా 200 డాలర్లకు చేరాయి. ఒక్క రోజులో ఎల్లిసన్ సంపద 26 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం సంపద 243 బిలియన్ డాలర్లకు చేరింది. ఫోర్బ్స్ వరల్డ్ బిలియనీర్స్ జాబితా ప్రకారం.. బెజోస్ సంపద 228 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ సంపద 239 బిలియన్ డాలర్లుగా ఉంది. వీరిని అధిగమించి ఎల్లిసన్ రెండో స్థానం సొంతం చేసుకున్నారు. ఈ జాబితాలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 407 బిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.



# ఈక్విటీ మార్కెట్లో ఐపిఒల సందడి

**ముంబై, జూన్ 14:** దలాల్ స్ట్రీట్‌లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు వచ్చే వారంలో ఆరు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి వస్తున్నాయి. ప్రధాన బోర్డు నుంచి ఒక కంపెనీ, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐదు సంస్థలురానున్నాయి. ఇక ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న ఐదు కంపెనీలు వచ్చే వారంలో లిస్ట్ కానున్నాయి. అరిస్ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ ప్రధాన బోర్డు నుంచి అరిస్ఇన్‌ఫ్రా సొల్యూషన్స్ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 18న ప్రారంభమైన 20న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.2102.22గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.499.60 కోట్లు సమీకరించాలని భావి స్తోంది. జేఎం ఫైనాన్షియల్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీ సెస్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నారు. పాటిల్ ఆటోమేషన్ ఎస్ఎంఈ విభాగం నుంచి పాటిల్ ఆటోమేషన్ ఐపీఓకు వస్తోంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా మొత్తం రూ.69.61 కోట్లు సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనుంది. 58 లక్షల షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.114-120గా నిర్ణయించారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జూన్ 16న ప్రారంభమై 18న ముగియనుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.